మెట్ట	2017/1	లింగాలదిన్నె రామిరెడ్డిగారి నర్సిరెడ్డి పెంచలరెడ్డి మరియు చిన్న పెంచలరెడ్డి /		
		లింగాలదిన్నె నారాయణరెడ్డి తండ్రి పెద్దనరిశిరెడ్డి		
		లింగాలదిన్నె పెంచల్‌రెడ్డి తండ్రి పెదనరిశిరెడ్డి		
		లింగాలదిన్నె చిన్న పెంచల్‌రెడ్డి తండ్రి పెద్దనరిశిరెడ్డి		
		భూమిరెడ్డి బాలిరెడ్డి తండ్రి వరదారెడ్డి	0.01	
"	2020/1	గూడూరు వెంకటయ్య / గూడూరు వెంకటరెడ్డి తండ్రి వెంకటరెడ్డి	0.06	
"	2220/2	లింగాలదిన్నె పెదనరిశిరెడ్డి / లింగాలదిన్నె పెదనరిశిరెడ్డి చిన్ననరిశిరెడ్డి తండ్రి పెంచల్‌రెడ్డి	1.77	
"	2221/1	కొండపేటి కొండరాజు / కొండపేటి రాజు తండ్రి గురవయ్య	0.06	
"	2222/2	లింగాలదిన్నె పెద్ద నరిశిరెడ్డి / లింగాలదిన్నె చిన్ననరిశిరెడ్డి తండ్రి పెంచలరెడ్డి	2.44	
"	2224/2	లింగాలదిన్నె రామిరెడ్డిగారి రామిరెడ్డి / లింగాలదిన్నె పెద్దనరిశిరెడ్డి చిన్న నరిశిరెడ్డి మరియు రామిరెడ్డి తండ్రి పెంచల్‌రెడ్డి	1.46	
"	2227/2	పోమా చిన్నపాపిరెడ్డి / గూడూరు వెంకటరెడ్డి తండ్రి వెంకటరెడ్డి	2.02	
"		పోమా చిన్న పాపిరెడ్డి / గూడూరు వెంకటరెడ్డి తండ్రి వెంకటరెడ్డి	0.04	
		మొత్తం	8.45	

(సం.) కె. క్రిష్ణయ్య,
ప్రభుత్వ సహాయ కార్యదర్శి.

KA.5

క్లియరింగ్ అమ్మకం-ధరలు తగ్గింపు

నేషనల్ టు-ఇన్-వన్ అన్నిపన్నులుచేరి ఫ్యాక్టరీ నుండి సరాసరి అమ్మకం ధర రు. 240/- ఆడియో టేప్ మరియు ఏ.సి. బ్యాటరీ సిస్టంతో అధునాతనమైన క్యాబినెట్‌లో నేషనల్ జపాన్ మోడల్ టు-ఇన్-వన్ బిగించబడింది. మొదటి 100 అర్జీలకు బహుమతులు ఇచ్చుటకు వీలుగా ఉచితం నేడే మీ అర్జీలను బుక్ చేయడానికి త్వరపడండి. వి. పి. పార్సిల్ సర్వీసులకు వ్రాయండి.

SOVIET SALES (A.P.)
Post Box No. 9429, Delhi-110051

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రకటన

జి. ఓ. ఆర్. టి. నం. 763 ఇ మరియు ప(ప్రా.లింగ్) శాఖ

తేది 20-8-85

నమూనా - 2 ఎ

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరిచిన కడపజిల్లా, మైదుకూరు మండలం, తిప్పిరెడ్డిపల్లి గ్రామములో ఉన్న భూమి ప్రజాహిత కార్యాలకు అంటే బ్రహ్మంగారిమఠం ప్రధాన కాలువ నిమిత్తము అవసరమైనట్లు భావించుచున్నందున 1923 ద్వారా సవరించిన విధంగా పూర్వే 1894 భూసేకరణ చట్టము 4 వ విభాగపు (1) వ ఉప విభాగములోని నిబంధనల మేరకు ఆ విషయము గురించి అందుకు సంబంధించిన వారందరి ఎడల నిమిత్తము యిందు మూలముగా నోటీసు యివ్వడమయింది. ఆంధ్రప్రదేశ్ గవర్నరు వారు చట్టములోని 4 వ విభాగపు (2) వ ఉప విభాగపు ద్వారా లభ్యమైన అధికారాలు వినియోగించేందుకు ప్రత్యేక ఉప కలెక్టరు భూసేకరణ తెలుగుగంగ ప్రాజెక్టు బద్వేలుకు ఆయన నిబంధనికి పనివారికి ఇందుమూలముగా అధికారమిస్తున్నారు.

చట్టములోని 17 వ విభాగపు (1) వ ఉప విభాగము క్రింద యీ విషయములో పత్రికలే తగు చర్య తీసుకోవాల్సిన అవసరమున్న దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు చట్టములోని 6 వ విభాగపు నిబంధనలు యీ విషయానికి వర్తించవారని యిందు మూలముగా ఆదేశిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా : కడప మండలము: మైదుకూరు
గ్రామము : తిప్పిరెడ్డిపల్లి

మెట్ట లేక మాగాణి	సర్వే నెం.	పట్టాదారు / అనుభవదారు	విస్తీర్ణం
సర్కారు పుంత	69/2	బాగల వెంకటిగాడు / అవుల పెద్దరామన్న	
		బాకల లక్షమయ్య	
		తండ్రి పెదరామయ్య	
		అవుల పెద్దరామయ్య	
		బాకల లక్షమయ్య	
		బాకల వీరప్ప	
		తండ్రి పెదవీరన్న	1.90
"	69/1	దుగ్గనేని రామయ్య	
		మోదుగాలి బాలసరసయ్య	
		బాకలి పుల్లిగాడు /	
		మోదుగాలి నరశింహులు	
		తండ్రి బాలసరసయ్య	0.27
"	54/1 బి	దుగ్గనేని రామయ్య /	
		మోదుగాలి నరశింహులు	
		తండ్రి బాల సరసయ్య	0.27
"	53/1	పోతురాజు వెంకటయ్య /	
		పోతురాజు తిడుపాలు	0.28
"	50/1 ఎ	పోతురాజు వెంకటయ్య /	
		గడ్డె కేశవులు	
		తండ్రి పెద్దచెన్నయ్య	0.22
"	50/2 ఎ	యానాల చిన్నచెన్నయ్య /	
		గడ్డె కేశవులు	
		తండ్రి పెద్దచెన్నయ్య	0.70
"	49/	అకుల నాగన్న /	
		అకుల నాగయ్య	0.45
"	48/1	యానాల చిన్నచెన్నయ్య /	
		ప్రొద్దుటూరు ఖాదర్‌సాబ్	0.24
"	43/2	బొమ్మనబోయిన చిన్నమునెయ్య /	
		పోతురాజు తిడుపాలు	0.69
"	42/2	బొమ్మనబోయిన చిన్న మునెయ్య /	
		పోతురాజు తిడుపాలు	0.75
"	41/2	బొమ్మనబోయిన వెంకటయ్య /	
		పోతురాజు తిడుపాలు	1.22
"	40/2	బొమ్మనబోయిన చిన్నమునెయ్య /	
		పోతురాజు తిడుపాలు	0.39
"	37/2	బొమ్మనబోయిన మునెయ్య	
		తండ్రి రామిరెడ్డి /	
		పోతురాజు తిడుపాలు	0.35
"	44/2	పోతల చిన్న వెంకటయ్య	
		గడ్డె చెన్నయ్య /	
		గడ్డె చిన్నచెన్నయ్య	
		తండ్రి చెన్నయ్య	0.30
"	30/1	పోతురాజు సుబ్బన్న /	
		పోతురాజు పెద్దగురయ్య	
		తండ్రి పెదగురయ్య	0.55
"	38/2	పోతురాజు సుబ్బన్న /	
		పోతురాజు పెద్దగురయ్య	
		తండ్రి పెదగురయ్య	
		పోతురాజు గుడుస్వామి	
		తండ్రి చిన్నగురయ్య	
		పోతురాజు ముత్తయ్య	
		తండ్రి పెద్దగురయ్య	2.31
"	36/2	అకుల నాగన్న	
		గడ్డె పెద చెన్నయ్య	
		గడ్డె చిన్న చెన్నయ్య /	
		అకుల నాగయ్య	
		అకుల సుబ్బన్న	
		బొమ్మి కెట్టి వీరయ్య	0.64
		మొత్తం ...	11.48

(సం) కె. క్రిష్ణయ్య,
ప్రభుత్వ సహాయ కార్యదర్శి.

KA.2

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్

సంపాదకులు : 1938 - 1972.

గంటల పంచాంగం

శ్రీ క్రోధనామ సం. నిజ శ్రావణ బ. చతుర్దశి : శుక్రవారం

1985వ సం. సెప్టెంబరు 13 : శుక్రవారం. బ. ఏకాదశి : రా. 8.34. మ ప : రా. 2.08 వర్జ్యం : ప. 12.51 మొదలు 2.21 వరకు.

1985వ సం. సెప్టెంబరు 14 : శనివారం బ. అమావాస్య : రా 12.50. పూ. ప : రా. 10.18 వర్జ్యం : ప. 7.30 మొదలు 8.56 వరకు. దుర్ముహూర్తం : రా 4.45 మొదలు

ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దానొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపదముల కెల్లన్
[మహాభారతము]

శ్రీ క్రోధనామ సం. నిజ శ్రావణ బ. చతుర్దశి : శుక్రవారం

మంచి పరిణామం కాదు

జమ్మూ-కాశ్మీరు శాసనసభ వ్యవహారాలలో ఒక రకమయిన సంక్షోభం ఏర్పడుతున్నట్లు తోస్తుంది. ఆ శాసనసభకి చెందిన ముగ్గురు సభ్యులు శ్రీయుతులు హందూ, షఫీ, సింగ్‌లని సభాపతి శ్రీ శర్మ ఇంతక్రితమే సస్పెండు చేశారు. తమ ఈ బహిష్కరణ అక్రమమయినదని వాదిస్తూ వారు సానిక హయికోర్టులో అర్జీ పెట్టుకున్నారు. అక్కడ డివిషన్ బెంచివారు సస్పెన్షనని ఆపాలని తీర్పు ఇచ్చారు. అయితే, ముగ్గురు సభ్యులకి శాసనసభలో హాజరు అయ్యే హక్కుమాత్రమే ఉంటుందికాని వోటు చేసే హక్కు ఉండదని న్యాయమూర్తులు అన్నారు.

కోర్టువారి తీర్పు శాసనసభలో చెల్లదంటూ కాంగ్రెస్ (ఐ) సభ్యుడు శ్రీ ధరమ్‌పాల్ ఒక తీర్మానం ప్రవేశపెట్టారు. దీని విషయమయి కొంత వాగ్వివాదం జరిగింది. కాంగ్రెస్ (ఐ) వారు తీర్మానాన్ని బలపరిస్తే ఫరూక్ వర్గానికి చెందిన నేషనల్ కాన్‌ఫరెన్స్ వారు దానిని వ్యతిరేకిస్తున్నారు. ముఖ్యమంత్రి శ్రీ షావర్గం తీర్మానాన్నే బలపరుస్తున్నారు. అడ్వొకేటు జనరల్ శ్రీ బేగ్ హయికోర్టులో ఒక అర్జీ పెట్టుకున్నారు. ముగురు శాసనసభ్యులూ పెట్టుకున్న అర్జీలో శాసనసభకలిగించుకోలేదనిఆయనఅంటున్నారు. ఆయనవాదం యొక్క అర్థం ఏమిటో పూర్తివివరాలుప్రకటించబడితే కాని తెలియదు. ఇదంతా చట్టాలకి సంబంధించిన సూక్ష్మమయిన అంశాలమీద చర్చలకి దారితీయవచ్చు. శాసనసభ గొప్పా, న్యాయస్థానం గొప్పా- అన్న ప్రశ్నకి మంచి ప్రాచుర్యం లభించవచ్చు. ఇది మంచి పరిణామం కాదనే అనాలి.

అవలు శాసనసభకీ, న్యాయస్థానానికీ మధ్య ఘర్షణ రానే రాకూడదు. న్యాయస్థానాల గౌరవానికి కాని, శాసనసభ్యుల గౌరవానికి కాని భంగం రాకూడదంటే ఇంచుమించు అందరూ అంగీకరిస్తారు. ఈ రెండు వ్యవస్థలకి చెందినవారూ ఒకరిమీద ఒకరు గౌరవంతో ప్రవర్తించాలి. జమ్మూ-కాశ్మీరు శాసనసభ వ్యవహారాలలో ఏర్పడిన సంక్షోభం త్వరలోనే తొలగిపోగలదని ఆశించాలి.

కొత్త పథకం

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశం అన్ని రంగాలలోనూ గణనీయమైన అభివృద్ధి సాధించిన మాట వాస్తవం. అయితే ఈ అభివృద్ధి దేశ అవసరాలకు తగినంతగా లేదన్నది యదార్థమే. సాధించిన ఫలితాలు పెట్టిన పెట్టుబడికి తగ్గట్టుగా లేవన్న విమర్శను కాదనటమూ కష్టమే. మిశ్రమ ఆర్థిక వ్యవస్థ, కేంద్రీకృత ప్రణాళికా పద్ధతి, ప్రాధాన్యాల నిర్ణయంలో లోపాలు, అవినీతి మొదలయినవి ఇందుకు కారణాలుగా వ్యాఖ్యానాలు పేర్కొంటూ ఉంటారు. అభివృద్ధి ఆశించినంతగా సమకూరక పోవటానికి ఇవన్నీ కూడా ఎంతో కొంత తోడ్పడి ఉండవచ్చు.

అయితే అభివృద్ధి సాధించడం ఎంత ముఖ్యమో, సాధించిన దానిని జన సామాన్యానికి అందేటు చూడటం కూడా అంత ముఖ్యమని అంగీకరించనివారు ఉండరు. అభివృద్ధి కార్యక్రమాల ఫలితాలు చాలవరకు కొద్దిమందికే దక్కుతున్నాయనీ, జన బాహుళ్యానికి అవి ప్రక్రమంగా అందకపోవటం వల్ల వారి పరిస్థితిలో పెద్ద మార్పు ఏమీ రాలేదనీ కొందరి విమర్శ. భారతదేశం సంక్షేమ రాజ్యం కనుక సమాజంలో అడుగు వరాలవారిని పైకి తీసుకు రావలసిన బాధ్యత ప్రభుత్వంమీద ఉన్నదనీ, కాంగ్రెసు ప్రభుత్వాలు ఈ విషయంలో గత మూడు దశాబ్దాల కాలంలో తమ బాధ్యతను నెరవేర్చలేక పోయాయని ఇలాంటివారి వాదం. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావటానికి శ్రీ రామారావు సినిమా నటుడుగా సంపాదించుకున్న పేరు ప్రధాన కారణం కాగా, ఈ విధమైన వాదంకూడా బాగా తోడ్పడిందని చెప్పక తప్పదు.

తెలుగుదేశం ప్రభుత్వం తాను ఈలోపాలను సవరించడానికి కృతనిశ్చయమై ఉన్నట్లు ప్రకటిస్తూ కొన్ని పథకాలను ప్రవేశపెట్టింది. బడి పిల్లలకు మధ్యాహ్న భోజన పథకం, దుస్తులూ-పుస్తకాల పథకం, కిలో రెండు రూపాయలకు బియ్యం పథకం మొదలైనవి ఈ కోవకు చెందినవే. రాష్ట్ర విద్యామంత్రి శ్రీ బి ముద్దుకృష్ణమనాయుడు ఇప్పుడు మరొక కొత్త పథకాన్ని సూచించారు. 19 జిల్లాలలో 11.28 లక్షల మంది పిల్లలకు చదువు నిమిత్తం ఆహారం సమకూర్చే లక్ష్యంతో ఈ పథకాన్ని రూపొందించినట్లు ఆయన చెప్పారు. దీనిని కేంద్ర ప్రభుత్వానికి పంపామనీ, పథకం అమలుకు ప్రపంచ బ్యాంకు సహాయం అర్థించామనీ విద్యామంత్రి వివరించారు. రాష్ట్రంలో ఇంతకు మునుపు "కేర" సంస్థ సహాయంతో ఐదు జిల్లాలలో మూడున్నర లక్షల మందికి పైగా పిల్లలకు పుష్టికరమైన ఆహారం లభిస్తున్నది కనుక, కొత్త పథకానికి ప్రపంచ బ్యాంకు సహాయం ఆశించటంలో తప్పులేదని శ్రీ నాయుడు అభిప్రాయపడుతున్నట్లు తోస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం లోగడ ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకం అనేక రూపాంతరాలు చెందిన చివరికి అదృశ్యం అయింది. ఆ పథకం అమలు జరిగిన తీరుపై వచ్చిన విమర్శలను దృష్టిలో ఉంచుకునే దానికి స్వస్తి పలకడం జరిగింది. సంక్షేమ పథకాలుగా పేర్కొనబడే వాటిపై చేసే ఖర్చుని వస్తూత్పత్తిని, ఉపాధి పదుపాయాలను వృద్ధిపరచటానికి మళ్లిస్తే సమాజానికి మరింత మేలు జరుగుతుందన్న వాదం ఉంది. దాని సంగతి అలా ఉంచినా, ఎంతో వ్యయ ప్రయాసలతో కూడిన ఈ పథకాలు నిర్దుష్టంగా అమలు కాకపోతే ఫలితాలు అందవలసినవారికి అందక, జనంలో అసంతృప్తి రెచ్చగొట్టినట్లు అవుతుంది.

తీవ్రమవుతున్న ఇంధన సంక్షోభం

గ్రరంలో ఎన్నడూ అనుభవించనంతటి ఇంధన సంక్షోభాన్ని నేడు భారతదేశం ఎదుర్కొనవలసి వస్తోందని చెప్పవలసి ఉంటుంది. ముఖ్యంగా ఉత్తర భారత దేశంలో ఈ ఇంధనపు కొరత ప్రభావం మరీ అధికంగా కనిపిస్తోంది. థర్మల్ కేంద్రాలు అనుకొన్నంత సామర్థ్యాన్ని కనబరచకపోవడం వల్లా భాక్రానంగల్ వంటి భారీ ప్రాజెక్ట్ రిజర్వాయర్‌లలో నైరుతి నీరు తగ్గిపోవడంవల్లా విద్యుదుత్పత్తికాలం ఉత్పత్తియనేది గణనీయంగా తగ్గడం జరుగుతోంది. 1984-85 సంవత్సరానికి దేశవ్యాప్తంగా 18,615 మిలియన్ కె. విద్యు. హెచ్. యూనిట్ల విద్యుదుత్పత్తికి కొరతఏర్పడుతోందని అంచనా! ఈ నిలువని మామూలుగా అవసరమైన విద్యుదుత్పత్తికి పదికొండుశాతం తక్కువనికూడా తెలుస్తోంది.

పారిశ్రామికంగా దేశం ఎదిగేకొద్దీ ఇంధన సంక్షోభం ఎక్కువ అవుతుంది తప్ప అంగ్గే అవకాశం లేదు. బొగ్గు, పర్నేస్ ఆయిలు, కిరోసిన్‌వంటి ఇంధనాలకిమాత్రం లీవ్రమైన కొరత ఉంది. ఎంఆర్. హర్యానా, ఉత్తరప్రదేశ్, కాశ్మీర్, రాజస్థాన్, న్యూఢిల్లీ ప్రాంతాలలో "పవర్ కట్" మామూలు విషయమై పోయింది. ఈ పరిస్థితి కర్నాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లలో కూడా దరిదాపు పునరావృతమవుతున్న విషయం కొత్తగా చెప్పవలసిన అవసరం లేదు.

1984-85 విద్యుత్ ఉత్పాదనకన్నా 8.5 శాతం అధికంగా విద్యుత్తును సమకూర్చుకోగలుగుతున్నా, పెరుగుతున్న అవసరాలదృష్ట్యా అ మొత్తం చాలదనే కాక, కొరత కూడా ఏర్పడుతోంది. ఈ సమస్యకి పరిష్కారాన్ని సమకూర్చుకోవలసి ఉంది. ఈ అంశం పట్ల కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు సమిష్టిగా యోజన చేసి సత్ఫలితాలని సాధించగలవని ఆశించాలి.

విద్యుదుత్పత్తిని రాబట్టుకొనేందుకు హైడల్ కేంద్రాలని, థర్మల్ కేంద్రాలని, న్యూక్లియార్ కేంద్రాలని ఏర్పాటుచేయడం నేడు ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న విషయమే! న్యూక్లియార్ కేంద్రాల సాయంతో విద్యుదుత్పత్తిని అత్యధికంగా ఉత్పత్తి చేయడమనే అంశం ప్రస్తుతానికి నేడు ఎక్కువ దృష్టిని కేంద్రీకరించడం జరుగుతోంది. ఇప్పటికే 10,000 ఎం విద్యు. యూనిట్ల విద్యుత్ ఉత్పాదన న్యూక్లియార్ పవర్ ప్లాంట్‌ల ద్వారా సాధ్యమవుతోంది. ఈ శతాబ్దం చివరినాటికి మరో 22 న్యూక్లియార్ పవర్ ప్లాంట్‌లు రంగంలో సిద్ధంగా ఉంటాయని నిపుణులు స్పష్టం చేస్తున్నారు!

న్యూక్లియార్ విద్యుత్ ఉత్పాదనపద్ధతులు ముఖ్యంగా పశ్చిమార్ధగోళ దేశాలకు అర్థమయ్యే స్థాయిని బట్టి తమం పోగుపడుతూ ఉంటాయి మన దేశంలో యురేనియమ్‌లభ్యతని కొదవలేదు 78,000 టన్నుల యురేనియమ్- 318 టన్నుల్లో థోరియమ్. 868,000 టన్నుల బొరియమ్- 02 కూడా లభ్యమవుతోందని వార్తలు తెలుపుతున్నాయి. థోరియమ్‌ని కూడా విద్యుత్ ఉత్పాదన పద్ధతుల్లో వినియోగించుకోవచ్చును కదా!

ప్రాజెక్టులని కరాదు చేసుకోవడం ఒక ఎత్తయితే, వాటిని అమలుపరచడం ఒక ఎత్తు. మన దేశంలో అతి ముఖ్యమైనసమస్య ఏమిటంటే అనుకొన్న ప్రాజెక్టులని అనుకున్నట్లుగా పనిచేసిన సమయంలో పూర్తిచేయలేక పోవడమేనని చెప్పాలి. ఇందువల్ల ఆశించినఫలితాలు కనిపించకపోగా పరిశ్రమలసమస్యలు ఎదురవుతాయి. విద్యుత్ కొరతని అనుభవిస్తున్న సమయంలోనే అదనపు వ్యయభారాన్ని భరించవలసి రావడం ఏ దేశానికైనా కష్టంగానే ఉంటుంది. ఇటీవలే కేంద్రప్రభుత్వం రు. 1000 మిలియన్‌ల నిధిని శక్తివనరులకొరకు రూపొందించుకోవాలని తీర్మానించుకోవడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుంది. గత్యంతరంలో అంపెట్టిన ప్రాజెక్ట్‌లని పోరమే పూర్తిచేయడానికి అధికారులంతా పూనుకొంటే ఇంధనసంక్షోభం నిండి మనం బైట పడగలము!

-గుమ్మనూరు రమేష్‌బాబు

దినఫలం

13-9-1985 శుక్రవారం - శక సం: 1907 - భాద్రపదం - 22

* మేషం : వ్యాపారరంగాన ఒకానొక అవకాశం జారిపోయిందిగా! మరలా అలాంటి అవకాశం యిప్పట్లోరాదు, గ్రహించగలరు.
* వృషభం : పోగొట్టుకొన్న వస్తువులు పేరరించుకోగల అవకాశమున్నది చిన్నదో పెద్దదో ప్రయాణమున్నది. రాజకీయంగా యత్నాలు సాగిస్తావు.
* మిథునం : సాటివారి పోటీని ఎదుర్కొనవలసి రావచ్చు. వ్యాపారస్థులు కావచ్చు ఉద్యోగస్థులు కావచ్చు. సుఖసంతరణ కాస్కారమున్నది.
* కర్కాటకం: దూర ప్రాంతాలనుండి అనుకూలవార్తలతో, శుభవర్తమానం అందవచ్చు. త్వరాయమవున్నది. అదికవ్యయం సూచితమే.
* సింహం : అలవాటుగా చేసేపనిలో జాప్యం జరుగవచ్చు. వృత్తియందు పెంపు కనిపిస్తుంది. చుట్టుప్రక్కల వారితో పర్షణ జరుగవచ్చు.
* కన్య : మీ వ్యాపారంలో నూతనాధ్యాయం ప్రారంభం కావున్నది. మాతవ వ్యక్తులు మీతో చేరనున్నారు.
* తుల : కళారంగనవగాని, మీది పదంవరగా చేసే వ్యాపారంలోగాని స్వల్పంగా యిబ్బంది కలిపించవచ్చు. రాజకీయతాదులకు అనుకూలదినం.
* వృశ్చికం: అధికారం చెలాయించవలసిన అవసరం మీ వ్యాపారంలో ఏర్పడ మున్నది. గమనించి మెలగండి. వృత్తిరీత్యా మీకు మేలున్నదినం.
* ధనుస్సు : పోయినవస్తువులు పేరరించుకోనుటకు యత్నిస్తారు. సఫలీకృతులవు కాదు. హఠాత్తుగా లిక్కినందుకు ఆనందిస్తారు. పాదు పజ్జనమైత్రి అద్భుతంది.
* మకరం : మీతో పర్షణకు దిగేవాడింటారు. గమనించి మెలగండి. అది వ్యాపార విషయం కాకపోతే మేలు. సుఖాంతులకు లోపం ఏర్పడవచ్చు.
* కుంభం : గ్రంథ ప్రచురణకర్తలకు, విక్రేతలకు, రచయితలకు. గాయనీ గాయకులకు అనుకూలదినమని భావించండి, గ్రహించి క్రమించండి.
* మీనం : నూతన మిత్రులు ఇంటికి రాగలరు. అలాగే బంధువులు రానున్నారు. శుభ ప్రస్తావనలుంటాయి. గ్రహించండి.

యుద్ధకాండ

- రాళ్లబండి పద్మనాభస్వామి

126 వ సర్గ

ప్రహస్తమ విభీషణుల కుంభకర్ణుం తు రామః
లక్ష్మణో రావణసుతం వ్యయం రామస్తు రావణమ్ 50

యుద్ధం వానరరాక్షసులకు మహోద్ధతిగా జరిగింది. ఆ యుద్ధములో రావణుని ముఖ్యమంత్రిని ప్రహస్తుణ్ణి (సర్వరాక్షస సేనాపతిని) సర్వవానర సేనాపతి నీలుడు వధించాడు. రావణుని కొడుకును ఇంద్రజిత్తును లక్ష్మణుడు హతమార్చాడు. రావణ కుంభకర్ణులను రాముడు సంహరించాడు.

స శక్రేణ సమాగమ్య యమేన వరుణేన చ
మహేశ్వర స్వయంభూభ్యాం దత్తవరశేష చ 51
తైశ్చదత్త వరస్త్రీమాన్ ఋషిభిశ్చ సమాగతైః
సురర్షిభిశ్చ కాకుత్స్థః వరాన్ లేభే సహస్రశః 52

రావణవధ అయిన తరువాత ఇంద్రుడు, యమవరుణులూ ఈశ్వరుడు, బ్రహ్మ. ఓ వయస్సు దశరథుడు, ఋషులూ, దేవర్షులూ వచ్చి రాముణ్ణి అభినందించి వరాలిచ్చారు.

వ తు దత్త వరః ప్రీత్యా వానరైశ్చ సమాగతః
పుష్పకేణ విమానేన కిష్కింధా మభ్యుపాగమత్ 53

అలాగే ఇంద్రాదులచే వరాలుపొందిన రాముడు తమ్ముడయిన లక్ష్మణుడు ప్రార్థించి సీతను పరిచర్యించగా ఆమెతో తమ్ముడితో విభీషణ సుగ్రీవాదులతో పుష్పక విమానారూఢుడై కిష్కింధకు వచ్చాడు.

తం గంగాం పునరాసాద్య వసంతం మాసపంచమే
అభిషేకం పుష్యయోగేన క్షోభయామాస బ్రహ్మవిత్ 54

తరువాత గంగనుచేరి ప్రస్తుతం భరద్వాజముని ఆశ్రమములో ఉన్నాడు, రేపు పితాంతంగా రాముణ్ణి చూడగలవు.

తతస్తు సత్యం హనుమద్వచో మహా
ద్విశేషమాకర్ణ్య పరః కృతాంజలిః
ఉవాచ వాక్యం మనసః ప్రహర్షణం
దిరస్యపూర్ణః బలు మే మనోరథః 55

ఇలాగు ఉన్నది ఉన్నట్టు జరిగినది జరిగినట్టు హనుమంతుడు చెప్పిన రామ వృత్తాంతంవిని భరతుడు పరమానందభరితుడై దిరకాలానికి నా కోరిక నెరవేరింది-అని మహోహరమాట చేతులు జోడించి అన్నాడు.

ఇది 126 - సర్గ

[సశేషం]

సూచనలు

అయ్యా! మా ఆపోలో ఉన్న వాటర్ టాంక్ మా పట్టణానికంతా నీరు సరఫరా చేస్తుంది. ఈ టాంక్ నుండి నీరు విడవడానికి బంద్ చేయటానికి ఒక వాల్ మెన్‌ను మునిసిపాలిటీవాడు వారాలరోజులుండి పెట్టినాడు. ఈవాల్ మెన్ ప్రొద్దున్న 4 గం॥ నుండి 9 గం. ల వరకు మరల సాయంత్రం 2 నుండి 4 గం॥ వరకు తన కార్యక్రమం నెరవేరుస్తాడు. ఇంతవరకు కథ బాగుంది. కాని ఈ వాల్ మెన్ లేనపుడు పిల్లలు మొదలుకొని పెద్దల వరకు టాంకును పాడు చేస్తున్నారు. ఈ టాంకులో ఎకువుల మనుష్యుల విసర్జనవల్ల నీరి ప్రజలందరూ రోగాలకు గురికావలసి వస్తుంది. అంతేకాకుండా ఈ టాంకును ఎవరో ఒకసారి శుభ్రం చేస్తున్నారు. కాబట్టి మునిసిపాలిటీవారు మొదటి వాల్ మెన్ లేనప్పుడు మరొక వాచ్ మెన్‌ను పెట్టి టాంక్ పరిశుభ్రతకు తోడ్పడాలి

మా పట్టణంలో కొత్త బస్టాండు, పాత బస్టాండు. బ్రిడ్జికింద బస్టాండు. రోడ్డుమీద బస్టాండు ఈ రకాలైన బస్టాండులున్నాయి. పాత బస్టాండు ఎవి చేయడంలేదు. ఇప్పుడు కేవలం మూడు బస్టాండులు మాత్రమే పనిచేస్తున్నాయి. ఈ బస్టాండుల వల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు ముఖ్యంగా వేరే వూర్లనుండి వచ్చినవారు బస్సు ఎక్కవలసి వస్తుందో అని తికమక పడుతున్నారు. బస్సుల టైమ్ టేబుల్ కొత్త బస్టాండులో మాత్రమే పెట్టినారు. ఈ పట్టికలో కూడా బస్సులు ఏ టైముకు వస్తుందో తెలియదు ఎందుకంటే ఆ టైమ్‌టేబుల్ చాలా పాత బడిపోయింది. ప్రస్తుతం బస్సుల సమయం మారినది. ఆ మారిన టైంటేబుల్ ఇంత వరకు సవరణ చేయలేదు. ఒకవేళ విచారణ కేంద్రానికిపోతే కూడా కొంతమంది, బస్సుఎక్కడి వస్తుందని అడిగితే "వస్తుంది పోవయ్యా" అని అంటాడు. కాబట్టి ఆర్. టి.వి వారు సరియైన బోర్డుల ప్రతి బస్ స్టాండులో పెట్టవలెనని కోరకమైనది.

ఆర్ పేట నీరిలో ఆర్ పేట ఎలిమెంటరీ స్కూలుకు వచ్చే విద్యార్థులు ప్రతి సంవత్సరం ఎక్కువైతున్నారు. ఈ స్కూలు నందు ఒకటవ తరగతి నుండి రీవ తరగతి వరకు తెలుగు, ఉర్దూ మీడియంలు రెండునూ వున్నాయి. కాని రేవ తరగతి తెలుగు మీడియంకు బోధించే తరగతి గది కూలిపోయి మానమువల్లె వుంది కావాలంటే మీద ఒకవుత్తరం తెలుగుభాషలో వారికి వ్రాయండి సమాధానమూడు

క జగన్నాథరావు, వెంకటేశ్వరనిలయ్, ప్రేమనగర్, కరీంపూరు (ఒరిస్సా)

మా డిపో సమస్య

అయ్యా, తెలంగాణా అలూకాలోని మా గ్రామంనుండి వెలుగురోడుమీరి అధ్వాన్న స్థితిలో వున్నాయి. గ్రామంలో వున్న కొద్ది రోడ్లు గుంటలతో నిండి వున్నాయి. ఏ కొద్ది వర్షం కురిసినా రోడ్లమీద నడుస్తున్నామో ముడుగుతున్నామో అర్థం కావటం లేదు. మోకాలిలోతు బురద వల్ల వాహనాలు మొదలు చిన్న చిన్న పిల్లల వరకు ఒక రోడ్డుపై ప్రయాణించడం ఎంతో కష్టముగా వున్నది. గ్రామ పంచాయితీకి చెప్పుకోదగ్గ ఆదాయం వున్నా ఏనాడు మా గ్రామం రోడ్లు గురించి శ్రద్ధ తీసుకొనలేదు. మేము చేసిన విజ్ఞప్తులన్నీ వృథా అయినవి. పై అధికారులకు ఎన్ని విజ్ఞప్తులు చేసినా ఫలితం లేకుండా పోయింది.

దాసరి యిందు సుందరరావు యాదవ్, నందిపెలుగు.

దారుణం

మనిషిని
మనిషి - హత
మార్చే విధానం
దానవత్వ
మావహించి
దహియించే
బలిదానం!
మతోన్మాదం

ద్వేషం, క్రోధం
అశాంతి
అరాచకం,
అన్నీ కలిసి
తూటాలుగా మారి
'లోంగోవాల్'ని
నింగికి పంపినవి!!

-రాపోలు పరమేశ్వరరావు

లేఖలు

ఇబ్బంది పడుతున్నాడు ముఖ్యంగా వేరే వూర్లనుండి వచ్చినవాడు బస్సు ఎక్కవలసి వస్తుందో అని తికమక పడుతున్నాడు. బస్సుల టైమ్ టేబుల్ కొత్త బస్టాండులో మాత్రమే పెట్టినారు. ఈ పట్టికలో కూడా బస్సులు ఏ టైముకు వస్తుందో తెలియదు ఎందుకంటే ఆ టైమ్‌టేబుల్ చాలా పాత బడిపోయింది. ప్రస్తుతం బస్సుల సమయం మారినది. ఆ మారిన టైంటేబుల్ ఇంత వరకు సవరణ చేయలేదు. ఒకవేళ విచారణ కేంద్రానికిపోతే కూడా కొంతమంది, బస్సుఎక్కడి వస్తుందని అడిగితే "వస్తుంది పోవయ్యా" అని అంటాడు. కాబట్టి ఆర్. టి.వి వారు సరియైన బోర్డుల ప్రతి బస్ స్టాండులో పెట్టవలెనని కోరకమైనది.

ఆర్ పేట నీరిలో ఆర్ పేట ఎలిమెంటరీ స్కూలుకు వచ్చే విద్యార్థులు ప్రతి సంవత్సరం ఎక్కువైతున్నారు. ఈ స్కూలు నందు ఒకటవ తరగతి నుండి రీవ తరగతి వరకు తెలుగు, ఉర్దూ మీడియంలు రెండునూ వున్నాయి. కాని రేవ తరగతి తెలుగు మీడియంకు బోధించే తరగతి గది కూలిపోయి ది. ఇది రెండు సంవత్సరాల క్రితం జరిగింది. ఇప్పటికీ పూర్తి కాలేదు. ఇంతవరకు ఆ తరగతికి కిర్మించలేదు. దీనివల్ల అటు విద్యార్థులు ఇటు ఉపాధ్యాయులు బాగా ఇబ్బందికి గురి అవుతున్నారు కాబట్టి ఆ తరగతి గదిని త్వరగా నిర్మించాలి

ఆర్. అబుల్ వాహీద్, ఇంటి నెం 604 వార్డు నెం 1 బార్ పేట, ఆదోని 518301

తెలుగుభాష

అయ్యా తిరుమల తిరుపతి దేవస్థానము, ఆదికాండలు, శుద్ధతెలుగుభాషలో పుస్తకాలు వ్రాసిన, వారినుండి అవాటు ఏమీ రాదు! ఇంగ్లీషుభాషలో వ్రాసిన, కొంత అవస్యంగా. అందుకనుగుణ మయిన ఇంగ్లీషులో అచ్చుఅయిన పుస్తకం అడిగినప్పుడు పంపివేస్తారు తెలుగుదేశం ప్రభుత్వపు తెలుగుతనము యిదేగాబోలు. యీమధ్య మనపత్రికలు చూచిన, ఎవరో పరిదేశీయులు అంటే తెలుగుభాష నర్చిన వారు హైదరాబాదు చూచి ఇదేనా ఆంధ్రదేశపు రాజధాని? అన్నారట ఎప్పటా ఒకతెలుగుబోడ్లు లేవు.

యింతకూ యీలోపము తెలుగుదేశ ప్రభుత్వానిదా లేక ఆ అకాడమీ పతులదా? తిరుమల తిరుపతి కార్యాలయంలో అంతా అమిళభాషవారే యుంటారు వారోటు ఇంగ్లీషువారి వాళ్ళగతి అంతేనా? నా మిత్రుడొకడు, నావలహాపై ఒకతెలుగు పుస్తకమునకు డబ్బు పంపించినాడు. చుమారు 2 నెలలు కావచ్చు. అతికతీలేదు. పుస్తకము దొరకనిదో. మరేదైనా మార్చు కోవచ్చునని లిఖించిన పుస్తకాలధరలు పట్టిక పంపించమని వ్రాస్తే వారు ఇంగ్లీషులో అచ్చుఅయిన ఒకవుత్తరం పంపినారు అతనికి తెలుగుకోలేక తిర్గి నావద్దకు తెచ్చినాడు. మీ ఆంధ్రదేశములోనే తెలుగుభాషను కుంటితనము పరిహారంటి ప్రచారాంధ్రులభాష ఏలాగు నడుస్తుంది. మీరేవారయినవారిని ఊతపై నడుస్తుంటే, మావంటి వార్కి ఏమి ఊతయివ్వగలరు! తిరుమల తిరుపతివార్కి ప్రతిదినము లక్షలు ఆదాయము లక్షలుఖర్చులు పెట్టుచున్నారు. ప్రగతి ఏమీ కనిపించలేదు. ఎంతపెరిగినా ప్రగతి లేకపోవుటచే గాత్రకోక అవ

యంతో ఐదు జిల్లాలలో మూడున్నర లక్షల మందికి పైగా పిల్లలకు పుష్టికరమైన ఆహారం లభిస్తున్నది కనుక, కొత్త పథకానికి ప్రపంచ బ్యాంకు సహాయం ఆశించటంలో తప్పులేదని శ్రీ నాయుడు అభిప్రాయపడుతున్నట్లు తోస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం లోగడ ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకం అనేక రూపాంతరాలు చెందిన చివరికి అదృశ్యం అయింది. ఆ పథకం అమలు జరిగిన తీరుపై వచ్చిన విమర్శలను దృష్టిలో ఉంచుకునే దానికి స్వస్తి పలకడం జరిగింది. సంక్షేమ పథకాలుగా పేర్కొనబడే వాటిపై చేసే ఖర్చుని వస్తూత్పత్తిని, ఉపాధి పదుపాయాలను వృద్ధిపరచటానికి మళ్లిస్తే సమాజానికి మరింత మేలు జరుగుతుందన్న వాదం ఉంది. దాని సంగతి అలా ఉంచినా, ఎంతో వ్యయ ప్రయాసలతో కూడిన ఈ పథకాలు నిర్దుష్టంగా అమలు కాకపోతే ఫలితాలు అందవలసినవారికి అందక, జనంలో అసంతృప్తి రెచ్చగొట్టినట్లు అవుతుంది.

ఓయిలీపీరియర్

ఈ అబ్బాయికి పెళ్లవుతుందా?

- ఇబ్బాపురపు రామచంద్రు

(గత సంచిక తరువాయి)

80 "మీ పేరు?" అడిగింది సుజాత.
"జగన్మోహిని." -" "అశోక్ ఏరీ?"

ఆమె వేసే భావలూ అవీ చాలా వెగటుగా తోచాయి సుజాతకి. ప్రియ బతికే అక్కచుండలేనట్లు లోపలికి వెళ్ళిపోయింది. అయినా ఆమెకు పిల్ల సంభాషణలు స్పష్టంగా వినపడుతూనే ఉన్నాయి.

"అశోక్ నా కజిన్ బ్రదర్. మీ గురించి ఎప్పుడూ చెప్పలేదే!"

"మేము బోలెడన్ని ఉత్తరాలు రాసుకున్నాం. ఎవ్ రీథింగ్ కరస్పాండెన్స్. మేము పెళ్లి చేసుకోవాలనే ఉద్దేశానికి వొచ్చాం-"

"మీరు వొస్తున్నట్లు ముందుగా వ్రాయలేదా?"

"లేదు. అనుకోకుండా వొచ్చాను. అశోక్..."

"అతను మిమ్మల్ని పెళ్ళి చేసుకుంటానని కచ్చితంగా రాశాడా?"

"ఊ"

"అతను మిమ్మల్ని చూశాడా మునుపు?"

"ఉహూ"

"సరే. అశోక్ ఎక్కడికి వెళ్లాడో నాకు తెలియదు. ఇవాళ ఆదివారం కదా! ఏ ఫ్రెండ్ దగ్గరికయినా వెళ్లి ఉండవచ్చు. రేపు రాత్రి బతికే తప్పకుండా దొరుకుతాడు మీరు వొచ్చిన్నట్లు చెబుతాం."

"అది అవసరం."

"ఏం?" ఆశ్చర్యంగా చూసింది సుజాత.

"జగన్మోహిని అంటే తెలియదాయనకు." - ఊళ్ళో ఉంటే రేపు కలుస్తారెండి అతన్ని. మిమ్మల్ని చూడగలగడం అనందంగా ఉంది."

వెళ్ళేముందు ఒక విషయం చెప్పి వెళ్లండి. అశోక్ యిక్కడో అమ్మాయిని ప్రేమిస్తున్నాడు-"

"దానేం, ప్రేమించడం ఎందరినయినా ప్రేమించవొచ్చు. పెళ్ళి చేసుకునేది నన్నే." గర్వంగా అని వెళ్ళి పోయిందామె.

మోసం...దగా...కుట్ర...కసిగా పెదవి కొరుక్కుంది పద్మప్రియ.

అశోక్ యింత వంచకుడా! ఈ జగన్మోహిని అకారానికి వికారంగా ఉన్నా బళ్ళర్యవంతురాలిలా ఉంది. వొంటి నిండా బోలెడు బంగారం దిగేసుకుంది. ఈమెను డబ్బుకోసం చేసుకుంటున్నాడేమో! ప్రేమించడం తనని...పెళ్ళి చేసుకోవడం ఆమెని. ఎంత దాటకం ఆడాడు! ఎంత మోసం చేశాడు! అసలతని ఉద్దేశమేమిటి? ఆస్తి కోసం జగన్మోహినా? అందం కోసం తనని... యిద్దరినీ వంచనం చేసుకుంటానని ఆమెను పెళ్ళి చేసుకోకూ. తనని ప్రేమ పేరిటా? ఇప్పుడు జగన్మోహిని యిలా యాత్వర్థికంగా రాకపోతే తనేమయిపోయేది?

ఆరోజిస్తూ-తప్పుడు పెట్టుకుని ఉండిపోయింది.

రేపు ఇక అశోక్ ముఖం చూడకూడదు, ఎంతగా నటించాడు తన ముందు! ఎలా వశపరచుకున్నాడు తన హృదయాన్ని! మగవాళ్లంతేనే మంచివారే తమ అశోక్‌ని మాత్రం మెచ్చుకోగలిగింది. ఆరాధించగలిగింది. సుజాత పొద్దులో ఉంటక పోతే... జాగ్రత్తలో పెడుతూ ఉండకపోతే యీ పాటికి తను అతనికి వశమై పోయేది ముందు వెనుకలలోచించకుండా. సుజాత దిర్మమా అని అటువంటి ప్రమాదకరమయిన పరిస్థితి నుండి బయట పడగలిగింది.

"ఏమిటాలో దిస్తున్నావ్? అరె! చీర మార్చుకుని తయారవలేదూ యింకా?"

"ఈ చీర బాలు-"

"కోపాలు తరవాత. ఎద్దా! స్లీప్ నేను చెప్పినట్లు చేయి. ఈ బదు నిముషాలే టైము ఎంత అందంగా తయారై వొస్తావో చూస్తాను. నా కోసం... స్లీప్..."

చిరాకేక కదిలింది పద్మప్రియ. బదు నిముషాలలో అమె చిలుకంగా అద్భుతంగానే తయారై వొచ్చింది అమెని చూసి- "వెరీగుడ్! పద..." అంటూ బుజంమీద చెయ్యి వేసి నడిపించింది. లిఫ్టుకి జారంపెట్టి. బుజానికి టి ఫ్లాస్కు. తగిలించుకుని - ఒక చేత్తో ప్రియను పట్టుకుని నడిపించసాగింది సుజాత.

* * *

మేడమీద - బాల్కనీలోకి వొచ్చేవరికి - అక్కడ - సర్వెంటు లాంటి ఒక వ్యక్తి

దైవం ఒరిగించేదేమిటి?

ఈశ్వరారాధనలనీ, నిరీశ్వరారాధనలనీ గ్రూపులు కట్టడం అందరికీ వేంనవును కానీ, ఈశ్వరుడంటే ఏమైపుంటుంది. అలాంటిది ఉన్నదా లేదా, అది పురుషాకృతి దరించి వుంటుందా లేక అది నిరాకారమైనదా అనే విషయం తమగొందామనే ప్రయత్నం ఎవరిలోనూ కానరాదు. వ్యక్తిరేకంగా కనిపించే ఈ రెండు వర్గాలకూ విభేదాలేవీ లేదు. ఈశ్వరవాదులు మని చెప్పినవే వాదుకూడా దేవుడికి దూరాన్నుంది ఒక్క దణ్ణంపారేయడం మంచిదనుకుంటాడుగానీ, మరీ దగ్గరకు వెళ్ళుకోవడం నేమదాయకమనుకోడు. దేవుళ్ళ పేరిట ఏటా వచ్చే పండగలూ జన్మాలూ చేసుకోడం మనసులో కలిగే కోర్కెలు తీర్చమని ప్రార్థించడం మినహాయిస్తే దైవం ప్రసక్తి ఎక్కువగా పెట్టకోడు.

అసలు దైవంలో జీవితాన్ని ముడివేసుకుంటే, జీవితకష్టాలు ప్రారంభమవవచ్చని భయపడేవాడు అనేకుడు. ఏ కష్టమొచ్చినా దూరిచిన అష్టకష్టాలతో నిండినట్లు కనిపిస్తుంది. భగవంతుడు అలాంటి పొరపాటు ప్రాణ్ణి పెట్టిన ఎరిపలుచూస్తే ఇవన్నీ కొంతమేర్పుకోడ మేందుకని ఎవరికైనా అనిపిస్తుంది. అందుచేత కామాలోకిపోకుండా దూరంగా వుంటాడు.

భక్తుడి క్వాలిఫికేషన్స్

కానీ కష్టాలనేవి దైవ శక్తులే సరిమీరమని అనుకోవక్కరలేదు. దైవంతో ఏ మాత్రం సంబంధం పెట్టకోనివారికి కూడా, ఎన్నో కష్టాలు రావడం చూస్తూ వుంటాం. అలాగే భక్తుడైన వాడికి అదార్యమందరనీ అవరేకుకు ఏదీ అవసరం రాదనీ, సంపూర్ణ ఆరోగ్యమే భక్తుడికుమని భావించవక్కరలేదు. గొంతులోవుంచు పడుంటాడ పరమపదించిన రామకృష్ణ పరమహంస. వివేకుడిని రణంకవుకోత్సుకు లాంగిక తనువుదాలించిన రమణమహర్షి. తక్కువ వ్రేజ భక్తులకోరానికి ఏ మాత్రం కుదరదు. ఆరోగ్యంతో భోగభాగ్యంతో పూర్ణాయుర్దాయంతో భూలోక యాత్ర సాగించిన అరవిందుడూ రామకృష్ణ, రమణులకన్నా ఎక్కువవిగానీ తక్కువవిగానీ అనే వీలులేదు. అది శంకరుడూ, వివేకానందుడూ అర్థాయుష్కులనే వెళ్లిపోయారు. అందుచేత అయుః పరిమాణంగానీ, ఆరోగ్య అనారోగ్యాలు కానీ, పండిత పామర, ధనిక దరిద్ర లేదా లేని భక్తుడి "క్వాలిఫికేషన్స్" కావాలని.

భగవదవతారాలుగా మనం విశ్వసించే శ్రీరాముడు, శ్రీ కృష్ణుడు వారివారి జీవిత కాలాల్లో ఇదుములకుగురియినవారే. గోకుల బిడ్డడి వంటి మహనీయుడు తడుతూ అకర్దవ్యాధితో బాధపడుతుండేవాడు. భగవంతుడి పుత్రుడిగా పరిగణింపబడిన జీసస్ క్రీస్తుమీది బాధను సాధారణ మానవుడి వలెనే అనుభవించాడు. అట్టి వాళ్లకికి బాధకు గురికాకుండా వందు వయసులో జీవితాన్ని చాలించిన మహాభక్తులూ వున్నారు.

మనసు మారుతుంది

అందుచేత దైవాన్ని కనుగొనడమనే ప్రయత్నానికి జీవితాన్ని అంకితం చేయడం ఏ లౌకిక ప్రయోజనాన్ని పొందిందో పెట్టదని తెలుసుకోవడం అవసరం. నిత్య జీవితంలో రాదగిన కష్టనష్టాలు ఎలా గూర్చ పోతై. కానీ దైవాన్ని కనుగొన్న వాడికి, ఈ లౌకిక పరిస్థితులకతీతమైన ఆనందాన్ని కార్యయోగ్యం కలుగుతుంది. అనిర్వచనీయమైన శాంతి హృదయంలో నెలకొంటుంది. అలాంటివాడికి జీవితంలో తన స్థితిని కష్టాలు ఆకట్టి ప్రభావం చేయలేవు. అతడికి కలిగిన సుఖాలుకూడా అతడ్ని ఏ విధిపిపాటుకు గురిచేయవు. అతడి దేహధర్మాన్ని వొప్పిని, సుఖాన్ని అతడు ఎక్కువగా కోరుకోగలిగిన స్థితిలో వుంటాడు. అతడికి గనక దేహధర్మముంటే, అది దుష్టమైన వమనుకు విధియాగించవడదు. లేమిని అతడు సహించగలడు, కలిమి అతడ్ని గర్విష్టుని చేయదు. పూర్వజన్మ అన్నట్లు అతడు "ఏ పీడాయమం తోలుడు, ఏ కార్యాన్నావు మాటలాడలేడు, ఇలనేకష్టబడం తీకాకై చెదిరోడు."

విశిష్టమైన భక్తుడు దైవాని కరిమడుం దైవమంటే ఈ మొత్తం ఉనికి, ఈ జీవిత ప్రవాహం. దీనిలో ఐక్యమైనవాడు లౌకిక ప్రపంచంలో ఈ "దైవాన్ని" ప్రతిబింబిస్తూ వుంటాడు. "దైవం", "జీవితం" అతడిదేపాత్ర నిర్దేశిస్తే ఆ పాత్రని భక్తుగా నిర్వహిస్తాడు. ఎంతకాలం జీవించాలి వుంటే అంతకాలం సంతోషంగా జీవిస్తాడు. కష్టాలు మళ్లా రెండేసి వమనంగా నిశ్చయమైన సుఖాన్నుతో అనుభవిస్తాడు. ఇతడి సుఖాన్ని ఇతర్లు మిందిన దైవం ఇతడిలేక యోగ్యమైన పనులనే చేయిస్తుంది. ఈ ప్రపంచంలో దైవాన్ని ప్రకటించడమే ఇతడి జీవితపు సారాంశం.

—నీలంరాజు లక్ష్మీప్రసాద్

శివరంజని అర్ట్స్ దశమ వార్షికోత్సవం

విజయవాడ, సెప్టెంబరు 12: శివరంజని అర్ట్స్ అకాడెమీవారు తమ సంస్థ కాలు తక్కువగా పదిలించడంతో ఆ సంస్థలోని కళాకారుల దీక్ష. కృషి ప్రశంసనీయం అని ఇదివరు ఇక్కడి ప్రేమ సమాజంలో జరిగిన ఆ సంస్థ దశమ వార్షిక మహోత్సవపు కార్యక్రమాలు అతిగా నిక్కేవిన తంపట్రిక నిర్మాత (త్రిజయ) శ్రీ యమ. ప్రభాకర రావు అన్నారు. శ్రీ పలాది శరభరావు ఈ సంస్థ అధ్యక్షులు ప్రతిభకలను, కార్యదీక్షను, కృషిని కొనియాడారు.

సంస్థ అధ్యక్షులు శ్రీ వాడి పైతుంకటరావు సంస్థ నిర్వహించిన కార్యక్రమాలు వివరించారు.

పదాత్యక్షులు శ్రీ కొప్పెర శ్రీ వి. వి. యస్. పాత్రుడు, శ్రీమతి పాలాని శేషమాంబ, శ్రీ కొప్పా మల్లికార్జునశర్మ, శ్రీ కొనగ మున్నగురాలు సంస్థ సభ్యులను అభినందించారు.

పదవంతరం పి. శ్రీనివాస్ బి అల్లూరి సీతారామరాజు, బేబి మనీలబే జాగిని నృత్యం ప్రదర్శించి బహుమతి. పి. పద్మనాభరావు, హార్మోనిలు గోపాలకృష్ణ, మహమ్మద్ సైదా, పి. శంకరరావు అభినయగీతం ఆలపించారు.

సహాయ కార్యదర్శి పి. పద్మనాభరావు స్వాగతం పలికారు. కార్యదర్శి మహమ్మద్ సైదా, మాదవి కార్యదర్శి వివరిస్తే సమర్పించారు. చివ్వకోట సత్యన్నారాయణ వందన సమర్పణ చేశారు.

ప్రధాని రక్షణకు నూతన రహస్యదళం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12: ప్రధానమంత్రి శ్రీ రాజీవ్ గాంధీ రక్షణకై నిపుణులతో కూడిన రహస్య దళాన్ని తయారుచేయటానికి కేంద్ర సచివాలయం ప్రణాళికను సిద్ధంచేస్తున్నట్లు తెలిసింది. ఈ ప్రణాళికను గతనెలలోనే ఆలోచించారని ఎంపిక కార్యక్రమం 15 రోజుల క్రిందట ప్రారంభమైందనీ అత్యంత విశ్వసనీయమైన వర్గాలు తెలిపాయి. అయితే ప్రస్తుతం ప్రధాని రక్షణకు పని చేస్తున్న ఢిల్లీపోలీసు, ఇంటెలిజెన్సు బ్యూరో, సంయుక్త నిఘావిభాగాలతో కూడిన బృందంస్థానంలో నూతన దళం పనిచేస్తుందా అనే విషయం ఇంకా తెలియలేదు.

ఈ నూతన రక్షక బృందంలో "నిపుణుల"ను ఎక్కువగా బి.టి.పరిశోధన విశ్లేషణ విభాగం "రా"ల నుండి తీసుకుంటున్నారు. వారి వారి ప్రవర్తనపైగల వార్షిక రహస్య నివేదికలను సమీక్షించి ఎంపిక జేస్తారని సచివాలయవర్గాలు తెలిపాయి. సచివాలయానికి కొన్ని దరఖాస్తులు కూడా అందాయని తెలిసింది. ఈ నూతన బలగానికి సంబంధించిన మినిస్టీరియల్ సిబ్బందిని కేంద్ర సచివాలయంలోని వివిధ శాఖల నుండి ఎన్నిక చేస్తారు.

రెండువేలమంది బ్లాక్‌కాట్‌కమాండోలు కలిగిన నేషనల్ సెక్యూరిటీగార్డు నుండి ఈ నూతన బృందానికి కొంతమందిని ఎన్నుకొనే అవకాశం వుంది. అయితే ఈ విషయంలో ఇంకా ఏనిర్ణయమూ తీసుకోలేదు. ఈ బృందాన్ని "సుశిక్షితమయిన సన్నబలగంగా" అభివర్ణిస్తున్నారు.

ఇలా ఉండగా కేంద్ర సచివాలయ ఆడిటోరియంలో పూర్వ సెక్యూరిటీ డైరెక్టరు జనరల్ శ్రీ నిగ్రాని తన ఉద్యోగులను యీ బృందానికి పంపటానికి తిరస్కరించారని వర్గాలు పేర్కొన్నాయి. పంజాబ్ పరిస్థితివల్ల ఉత్పన్నమైన కార్యగతలను నిర్వర్తించటానికి సరైన బలగం కొరవడుతుందనే కారణంగా అయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావును జి. పి. బిర్లా ఈ నెల 7న కలుసుకున్నప్పటి చిత్రం

అక్టోబరు 22 లోగా సహకార సంఘాలకు ఎన్నికలు

కరీంనగర్, సెప్టెంబర్ 12

వచ్చే అక్టోబరు 22 లోగా రాష్ట్రంలోని 12 వేల సహకార సంఘాలకు ఎన్నికలు జరిపించగలమని ఆ శాఖామంత్రి శ్రీ ఎ. రామకృష్ణుడు తెలిపాడు. ఇక్కడ ఎనిమిది అక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన జిల్లా సహకార బ్యాంకు భవనానికి ప్రారంభోత్సవంచేస్తూ ఆయన ఈ విషయం చెప్పాడు. సహకార సంఘాల్లో కొన్ని గొప్పో అవకతవకలు జరుగుతున్నట్లు మంత్రి అంగీకరించాడు.

సహకార సంస్థల్లో ప్రభుత్వ నిధులు కు. వందకోట్లదాకా ఉన్నాయి. అందుకని ఈ సంస్థలమీద ప్రభుత్వ ఆధిపత్యం వుండాలని మంత్రి అభిప్రాయపడ్డాడు. సహకార సంస్థలలో పేరుకుపోయిన అవినీతిని జాతీయ చేసే ఉద్దేశంతో వీటి అధినేతలుగా వున్న రాజకీయ నాయకులను తొలగించి ప్రభుత్వ అధికారులను నియమించామన్నాడు. అయితే ఈ సంస్థల మీద రాజకీయ ప్రభావంలేకుండా వుండకూడదనేది తమ అభిమతం కాదన్నాడు.

సహకార బ్యాంకుల మంచి ఈ ఆర్థిక సంవత్సరంలో కు. 266 కోట్ల మేరకు అప్పులు యివ్వాలని నిర్ణయించినట్లు శ్రీ రామకృష్ణుడు తెలిపాడు, ఇప్పటి కరకు కు వంద కోట్లు అప్పులయిచ్చామన్నాడు. రాష్ట్రంలోని 6664 ప్రాథమిక సహకార సంఘాలు పేదల జీవనోపాధికి కృషిచేస్తున్నాయన్నాడు. మంత్రి ఈ సందర్భంగా రైతులకు కు. 24070 రుణాలను పంచాడు.

జిల్లాలోని 66 ప్రాథమిక సహకార సంఘాలకు గిడ్డంగులు నిర్మించనున్నట్లు న్యాయశాఖ మంత్రి శ్రీ రాజేశంగౌడు చెప్పాడు. ఈ సంఘాలనుంచి తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లించకపోతే అవి చిటాలా తీయగలమన్నాడు.

జిల్లా కలెక్టరు శ్రీ కె. ఆర్. పరమహంస సహకార బ్యాంకు మేనేజింగు డైరెక్టరు శ్రీ ఎస్.వి. ప్రసాద్, కాంతు మాజీ వైస్ చైర్మన్ శ్రీ ప్రభాకరరావు పలువురు ఎంపీలు. ఎమ్మెల్యేలు పాల్గొన్నారు కరీంనగర్ ఎమ్మెల్యే శ్రీ ఆనందరావు అధ్యక్షతవహించారు. అంతకుముందు మంత్రి శ్రీ రామకృష్ణుడు సర్వాపూర్, పోశారం, సంద్రపల్లి గ్రామాలలో పాఠశాల, పంచాయతీ భవనం, ఇళ్లకాలనీలను ప్రారంభించాడు. పోశారంలో 17 ఎకరాల నాలుగు గుంటల భూమిని 15 మంది హరిజనులకు పంచాడు. (కం)

తె.దే.హయాంలో అవినీతి పెరిగింది

కరీంనగర్, సెప్టెంబర్ 12

రాష్ట్రంలో ముఖ్యంగా ప్రభుత్వ యంత్రాంగంలో నానాటికీ అవినీతి పెరిగిపోతోందని బిజెపి నాయకుడు శ్రీ దాన సత్యనారాయణ ఆరోపించాడు, అవినీతి అంతమాస్తానని దంబాలు పలికిన ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీరామారావు అధికారుల అవినీతి కుంభకోణాలను బట్టబయలు చేసినా పట్టించుకోవడం లేదన్నాడు. శ్రీ రామారావు సినిమా రంగంలో వలెనే రాజకీయ రంగంలోనూ డైలాగులతో కాలక్షేపం చేస్తున్నారని పేర్కొన్నాడు.

జిల్లా ఉపాధికల్పన కార్యాలయం అవినీతి నిలయంగారయారైందనే ఆరోపణలున్నాయి, ఈ ఆరోపణలను పురస్కరించుకుని న్యాయశాఖామంత్రి శ్రీ రాజేశంగౌడు ఆ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశాడు, కార్యాలయాధికారి శ్రీ షేక్ మదార్ పాల్పడిన అవకతవకలను మంత్రి విలేకరులముందు బట్టబయలు చేశాడు. అయితే మూడుమాసాలు గడిచినా ప్రభుత్వం ఆ అధికారిమీద ఎలాంటి చర్య తీసుకోలేదని శ్రీ సత్యనారాయణ విమర్శించాడు. మంత్రి మాటకే విలువ లేని తెలుగుదేశం ప్రభుత్వంలో సామాన్యుల నిర్యాతులకు వట్టంచుకునే జాలేదని ఆయన ప్రశ్నించాడు.

ముఖ్యమంత్రి తీరకదంపుడు ఉపన్యాసాలు కట్టిపెట్టి గత హామీలమేరకు అవినీతి పరులయిన అధికారులపై చర్యలు తీసుకోవాలని శ్రీ సత్యనారాయణ సలహా ఇచ్చాడు. అవినీతికిపాల్పడ్డారంటూ మంత్రి ధృవీకరించిన అధికారిని వెంటనే సస్పెండుచేసి విచారణ జరిపించాలని కోరాడు. (కం)

పంజాబ్‌లో బూటాసింగ్ ఎన్నికల ప్రచారం

లూధియానా, సెప్టెంబర్ 12

పంజాబ్‌లో కాంగ్రెసు(ఐ) తరపున ఎన్నికల ప్రచారం కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ బూటాసింగ్ లూధియానా జిల్లానుండి ప్రారంభించాడు, ఆయన లన్నా, పలరాలా,పాయల్, ముల్లాన్‌పూర్ జాగ్రాన్, లూధియానాలలో ప్రసంగిస్తాడు.

ఇది ఇలా ఉండగా అమృత్‌సర్ గురుద్వార్ మంజీ దివాన్‌హాలులో సమైక్య అకాలీదళ్ కన్వెన్షన్‌తో వ్యతిరేక వినాదాలతో ప్రజలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడిన వ్యక్తులపై చర్య తీసుకొనే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తాం దని హోంశాఖ కార్యదర్శి శ్రీ వి.ఎన్. వోహ్రా పత్రికలవారితో అన్నాడు.



ఉత్తమ ఉపాధ్యాయుడు లింగంపల్లి రామచంద్ర

ఆలేరు, సెప్టెంబర్ 12

జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎన్నికైన ఆలేరు పిఎస్‌ఎల ఉన్నత పాఠశాల తెలుగుపండితుడు శ్రీ లింగంపల్లి రామచంద్రను ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నల్లగొండలో సన్మానించారు. జిల్లాకలెక్టరు శ్రీ ఎ.కె.గోయల్ శ్రీ రామచంద్రకు ప్రశంసాపత్రం సమర్పించారు.

శ్రీ రామచంద్ర గత 15ఏళ్ళనుగా ఉపాధ్యాయుడుగా పనిచేస్తూ విద్యా ప్రమాణాలను పెంచడానికి విశేష కృషిచేశాడు, హైస్కూలు యాజమాన్యం 1977లో అయనను పనంగా సత్కరించింది. తెలుగు భాషాబోధనలో సమర్థుడయిన శ్రీ రామచంద్ర మంచివక్త కూడా. ఆయన కవితలు ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం నుంచి ప్రసారమైనాయి. రచనలు అనేక పత్రికలలో ప్రచురితమైనాయి, (కం)

మాజీ సైనికులకు రక్షణ మంత్రి హామీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12:

అందుబాటులో వున్న వనరులకు లోబడి మాజీ సైనికులకు మరిన్ని సదుపాయాలు కలిగించగలమని రక్షణ మంత్రి శ్రీ వి. వి. నరసింహారావు హామీ యిచ్చాడు.

భారత మాజీ సైనికుల లీగ సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ నరసింహారావు మాజీ సైనికుల పునరావాసం నిరుద్యోగం పింఛను సదుపాయలు మున్నగునానికి సంబంధించిన సమస్యలు తమకు పూర్తిగా తెలుసునని, వారి సంక్షేమం నిమిత్తం తన వరకూ తాను ఏలా కొంత చేయగలనని అన్నాడు.

జనరల్ ఎ. ఎస్. వైద్యతో సహా త్రివిధ దళాధిపతులు, ఇతర ఉన్నత సైనికాధికారులూ ఈ సమావేశానికి హాజరైనారు.

మాజీ సైనికుల సమస్యలను పరిశీలించటానికి ప్రభుత్వం నియమించిన ఉన్నతాధికార సంఘం 68 సిఫార్సులు చేయగా అందులో ఇంత వరకు 42 సిఫార్సులను ప్రభుత్వం అమోదించిందని రక్షణ మంత్రి అన్నాడు.

మిగిలిన ఇరవై ఆరు సిఫార్సులకూ సంబంధించి రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రతించి నిర్ణయాలు తీసుకోవలసి వుందని ఆయన అన్నాడు. మాజీ సైనికుల ఇబ్బందులు తొలగించే విషయంలో ప్రభుత్వానికి గల ఆసక్తి దీనివల్ల విదితమౌతున్నదని ఆయన అన్నాడు.

వాటర్‌వర్క్స్ యూనియన్ ప్రెసిడెంట్ పదవిపై తర్జన భర్జన

హైదరాబాదు, సెప్టెంబరు 12

హైదరాబాదు వాటర్‌వర్క్సు సిబ్బంది యూనియన్ ప్రెసిడెంటుగా శ్రీ మహ్మద్ గౌస్ యూనియన్‌కి తానే ప్రెసిడెంటునని చెప్పుకోవడంవల్ల డిప్యూటీ లేబర్ కమిషనర్ ఎన్నికలు జరపవలసుకున్నట్లు తెలిసిన విమ్మట రాష్ట్ర ఐ.ఎన్.టి.యు.సి ప్రెసిడెంటు శ్రీ జి.సంజీవరెడ్డి ఒక ప్రకటన చేశాడు.

ఈ యూనియన్ ఐ.ఎన్.టి.యు.సికి అనుబంధితమై ఉంది. శ్రీ మహ్మద్‌గౌస్ ఐ ఎన్.టి.యు.సితోలేదు. ఆయన టి.ఎన్.టి.యు.సి.కి చెందినట్లు (తెలుగుదేశం) కొన్నాళ్లు ఆ విమ్మట డెమాక్రిటిక్ సేవన్ వార్కీకి చెందినట్లు చెప్పుకుంటున్నాడు, కాబట్టి ఆయనకి ఐ.ఎన్.టి.యు.సి.కి చెందిన యూనియన్‌కి అయన ప్రెసిడెంటు అని చెప్పుకొనే అధికారం లేదు. డిప్యూటీ కమిషనర్ శ్రీ పి.జనార్దనరెడ్డితోను ఆయన కార్యవర్గ సభ్యులతోను చర్చించాలని శ్రీ సంజీవరెడ్డి సూచించాడు, ఎన్నికలు అవసరమని ఆయన అన్నాడు.

సహస్రఘటాభిషేక యజ్ఞం

హైదరాబాద్ సెప్టెంబర్ 12:

ఈ సంవత్సరం వర్షాకాలం గడచిపోతున్నప్పటికీ ఎర్రాబుపరవనికారణంగా రహీంపూలోని శ్రీ సురాలాంజేశ్వరకొండ మఠం శివాలయంలో ధర్మకర్తలమండలివారు సహస్రఘటాభిషేక యజ్ఞం ప్రారంభించినట్లు ధర్మకర్తల మండలి కార్యదర్శి శ్రీ కె. హరిదిర్సన్ తెలియజేస్తున్నారు.

ఈ యజ్ఞం మంగళవారం నాడు ప్రారంభమైంది. అవాలగోపాలం వేలాది సంఖ్యలో వచ్చి వేయికడవలతో ఏకధారగా శివలింగం సంపూర్ణంగా మునిగిపోవునట్లు అభిషేకించారు.

ప్రతి సంవత్సరంలాగే ఈ ఏడాది కూడా నిజశ్రావణ మాసపూజలను ఈ శ్రావణ మాసంలో పూర్తిగా జరుపుతున్నారు. ఇంతవరకు ఆగస్టు 8 నుండి సెప్టెంబరు 9వ తేదీవరకు సోమ, శనివారాలు శ్రావణ పూజా మహోత్సవాలు జరుపబడ్డాయి.

కృషి భవన్‌లో అగ్ని ప్రమాదం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12

వ్యవసాయ మంత్రిత్వశాఖ కార్యాలయం "కృషిభవన్"లో నేటి ఉదయం అగ్నిప్రమాదం సంభవించింది.

ఈ సమాచారం అందగానే అగ్నిమాపకదళం వారు వెళ్లి మంటలను అర్పివేశారు.

ఈ ప్రమాదంలో ఆస్తినష్టంగాని, ప్రాణనష్టంగాని జరుగలేదు.

గుజరాత్‌లో ట్రిబ్యూనల్

గాంధీనగర్, సెప్టెంబరు 12:

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు సంబంధించిన కేసులపై విచారణ జరపడానికి వారంరోజుల్లోగా ఒక అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలని గుజరాత్ ప్రభుత్వం నిర్ణయించింది.

ఖనిజ పరిశ్రమాభివృద్ధి సంఘం నివేదిక సమర్పణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 12:

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుకు ఆంధ్రప్రదేశ్ ఖనిజ పరిశ్రమాభివృద్ధి సంఘ అధ్యక్షులు ప్రొ. వి.ఎల్. ఎస్.వీరమళంకరంనిన్నతమనివేదికను సమర్పించారు. దీనికి సంబంధించిన వివిధ విషయాలను పూర్తిగా పరిశీలించిన తదుపరి ఈ రంగానికి చెందిన అనేకమంది నిపుణులతో చర్చించిన తర్వాత తుదినివేదికను పూర్తిచేసినట్లు.

ప్రొ. వి. ఎల్. ఎస్. వీరమళంకరం అధ్యక్షతన 1984 ఏప్రిల్‌లో ప్రభుత్వం సంఘాన్ని నియమించింది ఈ సంఘంలో ప్రభుత్వాధికారులు, దక్కను సిమెంట్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎం.వి.రాజుగారు ఇంజనీరు శ్రీ కాకా రామమోహనరావులను అనధికారసభ్యులుగా అప్పట్లో ప్రభుత్వం నియమించింది.

జగిత్యాల సమితిని కరువు ప్రాంతంగా ప్రకటించండి

కరీంనగర్, సెప్టెంబరు 12:

జగిత్యాల సమితిని కరువుప్రాంతంగా ప్రకటించాలని సమితి సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు,

గత 30 ఏళ్ళలో యింతటి కరువు పరిస్థితి ఎదురుకాలేదని సభ్యులు ఆందోళన వెలిబుచ్చారు. వర్షాభావంవల్ల పైర్లు ఎండి పోయినందుకు రైతులు కృంగిపోయారని తెలిపారు. మేత లేక పశువులు అల్లాడి పోతున్నాయన్నారు.

పోచంపాడు కాలువకు వెంటనే నీరు వదలాలని సర్పంచులు కోరారు. ప్రాజెక్టులో నీరు లేకపోతే మహారాష్ట్ర నుంచి నీరు మళ్ళించేందుకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు. పోచంపాడు నీరు వదలనందుకు అధ్యక్షుడు శ్రీ రత్నాకర రావు ప్రభుత్వాన్ని విమర్శించారు, బుగ్గారం ఎమ్మెల్యే శ్రీ విశ్వనాథం, జిల్లా పరిషత్తు వైస్ చైర్మన్ శ్రీ సాయిరెడ్డి కూడా ఈ విషయంలో ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు,

పోచంపాడు నీరును కాలువకు వదిలేలా చర్యలు తీసుకోవలసిందని అధికారులకు చెబుతానని మంత్రి శ్రీ రాజేశంగౌడ్ చెప్పారు.

సమితి అప్పుల పర్యవేక్షకుడు 1987 లో కాలేసిన రు. 13437లు మాఫీ చేయాలనే తీర్మానాన్ని సమావేశం ముందు పెట్టాడు. చనిపోయిన పర్యవేక్షకుడికి స్థిరదాస్తులేవీలేకపోవడమే కాక మునిసిపల్ కమిషనరు తెలిపినందున దుర్వినియోగమైన డబ్బును మాఫీ చేయాలని కోరుతూ తీర్మానించాడు, అప్పటి విడివో దుర్వినియోగంజేసిన రు. ఏడు వేలు ఇంకా రాలేదని రత్నాకరరావు తెలిపాడు.

తాటాకు తెగులు నివారణకు జడుగు రైతులకు చీడపీడల మందులు పంచాలన్న వ్యవసాయ శాఖ డైరెక్టరును సభ్యులు నిలదీశారు. ఆ మందులు ఎవరికి ఇచ్చారో వివరణ కావాలనికోరారు. రైతు లెవరికీ మందులు అందలేదని ఆరోపించారు.

పంటరుణాల మంజూరికి అడు వేల రూపాయల లోపు అదాయమున్న 60 మంది రైతులను ఎంపిక చేశామని అధికారులు చెప్పారు. ఇందుకోసం జగిత్యాల సమితికి రెండు లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులు శ్రీయుతులు మాధవరెడ్డి, రాజిరెడ్డి, విశ్వనాథంలు ప్రమాణం చేశారు. (కం)

మూసీప్రాజెక్టుతూములు, కాలువల మరమ్మతు పనులకు నిధులకొరత

నూర్యాపేట, సెప్టెంబరు 12:

జిల్లాలో 30 ఏళ్ళ క్రితం నిర్మించిన మూసీ ప్రాజెక్టు తూములు, కాలువలు తగిన మరమ్మతులులేక దెబ్బతిన్నాయి, ముఖ్యంగా ఎడమకాలువ అధ్వానస్థితిలో వుంది, నీరు ఎక్కువగా వృథా అవుతోంది.

ప్రాజెక్టు ప్రాంతంలో రహదారులు సరిగాలేక ఎండిన చాన్యాన్ని ఇళ్ళకు చేరవేసుకోవడంలో రైతులు యిబ్బందులకు లోనవుతున్నారు. రహదారులు తుమ్మచెట్లతో కప్పుకుపోయాయి, గోతులమయంగా తయారయ్యాయి,

రెండు మూడేళ్ళకో పర్యాయం విడుదలచేసే నిధులు చిల్లర మరమ్మతులకు సరిపోవడంలేదని పంచాయితీ శాఖాధికారులు చెబుతున్నారు. అయితట్టు రైతులు, వారినాయకులు ఈ విషయంలో అనేకసార్లు ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా ఫలితం చేకూరలేదు.

మూసీ నీటిపారుదలశాఖ అధ్వర్యంలో నిర్వహించాల్సిన మరమ్మతు పనులను జిల్లా పరిషత్తుకు అప్పగించే యోచన వున్నట్టు తెలిసింది, ఈ ప్రతిపాదన అయితట్టు రైతులను నిలువుగా కృంగదీసింది, నీటిపారుదల శాఖ వ్యవహారాలు జిల్లా పరిషత్తువారికి కొత్తవాటు అవసరమైనప్పుడు కాలువలు, తూములు మరమ్మతు చేయకపోతే వాదం వినిపిస్తోంది.

ఏదేమయినా దాలినన్ని నిధులు విడుదల చేసి రహదారులను బాగు చేయాలని, నీరు వృథా కాకుండా తూములు, కాలువలు మరమ్మతు చేయించాలని రైతులు కోరుతున్నారు. (కం)

మహిళలచిత్రం "మగాళ్ళకో నమస్కారం"

లోగడ "మిస్టర్ మాలక్ష్మి" వంటి అను పోషించిన యీ చిత్రానికి ఆంధ్ర చక్కని చిత్రానికి దర్శకత్వం వహించిన యువ దర్శకుడు డాక్టర్ రంగారావు దర్శకత్వంలో సాయిబాబా ఎక్స్ ప్రెస్ సంస్థ రూపొందించిన... మహిళలకు మెప్పు కథాంశంతో కూడుకున్న "మగాళ్ళకో నమస్కారం" త్వరలోనే విడుదలకు సిద్ధమవుతుంది.

"ఏడాది అవది అర్ధరాత్రి ఒంటరిగా... నిర్భయంగా తిరుగగలిగినపుడే అదసలైన స్వాతంత్ర్యం వచ్చినట్లు" అన్న పూజ్య బాపూజీ సూక్తిని ఆధారంగా తీసుకొని నిర్మించిన చిత్రం "మగాళ్ళకో నమస్కారం". మహిళలకు వంటిందిన ఎన్నో సమస్యలను, వాటికి పరిష్కారాన్ని యీ చిత్రంలో చూపించాము. అడవాళ్ళు అదరించే చిత్రంగానేకాకుండా అందరినీ అలరించే చిత్రంగా రూపుదిద్దడం జరిగింది. సెప్టెంబరు నెల 10 తేదీన పట్టు కాపీ వస్తుంది. గాంధీజయంతికి చిత్రాన్ని విడుదల చేయనున్నాము" అని అన్నారు దర్శకులు డా॥ రంగారావు.

మురళీమోహన్—ప్రభ జంటగా నటించిన యీ చిత్రంలో ఈశ్వరరావు, సూర్యప్రసాద్, ఎక్కిరాల, మాదా, గోకిన రామారావు, విజయలలిత ముఖ్య కూడిక తొలిసారిగా నాయికగా నటించడం విశేషం. అక్టోబరులో యీ చిత్రం పాటల రికార్డింగుతో ప్రారంభమై దశలవారీ, జనవరి, ఫిబ్రవరి మాసాల్లో జరిగే షూటింగ్ షెడ్యూల్స్‌తో చిత్ర నిర్మాణం పూర్తి చేసుకుంటుంది. నిర్మాత-రామచంద్రరావు; నిర్వహణ-యస్. వెంకటేశ్వరరావు.

చిలిపి యవ్వనం

ఫెట్స్‌లో ప్రత్యేకంగా వేసిన అర్జున్.. డిస్కో డాన్స్‌లో అరిలేరిన ఆనంద్‌బాబు హీరోలుగా నటించిన శ్రీ ఉమా భాస్కర మూవీస్ వారి "చిలిపి యవ్వనం" త్వరలో విడుదలకు సిద్ధమవుతుంటుంది.

సినిమా వార్తలు

చేసుకొని నిర్మించిన చిత్రం "మగాళ్ళకో నమస్కారం". మహిళలకు వంటిందిన ఎన్నో సమస్యలను, వాటికి పరిష్కారాన్ని యీ చిత్రంలో చూపించాము. అడవాళ్ళు అదరించే చిత్రంగానేకాకుండా అందరినీ అలరించే చిత్రంగా రూపుదిద్దడం జరిగింది. సెప్టెంబరు నెల 10 తేదీన పట్టు కాపీ వస్తుంది. గాంధీజయంతికి చిత్రాన్ని విడుదల చేయనున్నాము" అని అన్నారు దర్శకులు డా॥ రంగారావు.

మురళీమోహన్—ప్రభ జంటగా నటించిన యీ చిత్రంలో ఈశ్వరరావు, సూర్యప్రసాద్, ఎక్కిరాల, మాదా, గోకిన రామారావు, విజయలలిత ముఖ్య కూడిక

జగన్

మెడగుల దిద్దుకుంటుంది.

యువతీ యువకుల హృదయాలలో గిలిగింతలు పెట్టే పదునైన పాటలతో హుషారుగాసాగే యీ యాక్షన్ వింటిమెంటు చిత్రంలో అనిబాబు, జీవిత బాలనటులుగా నటించారు. రాజశ్రీ, గంగై అమరన్, గోపమ్. రమానంద్ యీ చిత్రానికి సాంకేతిక పాలకులు కాగా శ్రీ విశ్వేశ్వర ఎక్స్‌ప్రెస్ (నెల్లూరు) సమర్పకులు. నిర్వహణ - డి. యమనందరావు. నిర్మాతలు - డి. సుమీరారెడ్డి, కె. సూర్యప్రకాశరెడ్డి. దర్శకత్వం-రామనారాయణ.

ఆంధ్రపత్రిక పాఠకులకు హీరో శోభన్‌బాబు సమాధానాలు

కిలో రు. 2 బియ్యం మహారాష్ట్రకు దొంగ రవాణా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 12 :

ఆంధ్రప్రదేశ్ నుండి పొరుగు రాష్ట్రాలకు బియ్యం దొంగ రవాణాను అరికట్టేందుకు పౌరసరఫరాల శాఖ నిఘా విభాగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకొంటోందని ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు తెలిపారు.

శాసన సభలో గురువారం ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ యు. సాంబయ్య అడిగిన ఒక ప్రశ్నకు ముఖ్య మంత్రి జవాబిస్తూ, కరీంనగర్ జిల్లానుంచి మహారాష్ట్రకు చందబస్తాలు దొంగ రవాణా చేయబడుచుండగా ఆగస్టు 31 న ఒక లారీని పట్టుకొని కేసునమోదు చేసినట్లు చెప్పాడు.

రెండు రూపాయలకిలో బియ్యం పథకం క్రింద ఈ బియ్యాన్ని నైజామాబాద్ మండలానికి చెందిన, సోమారం, బొమ్మకల్ గ్రామాలో, హస్నాబాద్ మండలంలోని మీర్జాపూర్ గ్రామాలో పంపిణీ చేయవలసి ఉన్నదని ముఖ్యమంత్రి చెప్పాడు.

సెక్యూరిటీ డిపాజిట్‌ను, కాంట్రాక్టర్ లిస్‌ను ఇప్పు చేసేందుకు రవాణా కాంట్రాక్టర్లపై చర్య ప్రారంభించబడిందని లారీ డ్రైవర్‌ను, రైసుమిల్లు గుమస్తాను అరెస్ట్ చేశారనీ, నిత్యావసర వస్తువులదట్టం నిజంధనల క్రింద చర్య గూడా ప్రారంభించబడిందని శ్రీ రామారావు చెప్పాడు.

దొంగ రవాణా వ్యాపారులతో సమ్మక్కు అయిన అధికారులను బర్తరఫ్ చేయడం జరిగిందని అనుబంధ ప్రశ్నలకు ముఖ్యమంత్రి జవాబిస్తూ చెప్పాడు.

మంచి బియ్యాన్ని నాగపూర్‌లో అమ్ముతుని, నాసిరకం బియ్యం చౌక దర దుకాణాలకు ఇవ్వడం ఇక్కడ జరుగుతోందన్నాడు.

వడ్డేపల్లిలో గృహ నిర్మాణం

వరంగల్ సమీపంలోని వడ్డేపల్లి వద్ద రాష్ట్ర గృహ నిర్మాణ మండలి నిర్మించ తలపెట్టిన గృహాలు రెండేళ్ళలో పూర్తి చెప్పారు.

చేయబడతాయని గృహనిర్మాణ, దేవాదాయ శాఖల మంత్రి శ్రీ ఎన్. యతిరాజారావు, శ్రీయుతులు సి.హెచ్. విద్యాసాగర్‌రావు, ఎ. సరేంద్ర అడిగిన మరో ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పాడు.

వరంగల్‌లో ఇళ్లు కావలసిన వారి అవసరాలు తెలుసుకునేందుకు గృహ నిర్మాణ మండలి 1979లో డిమాండ్ సర్వే జరిపి ఇళ్లు కావలసిన వారి నుండి దరావతుగా 24 లక్షల 51 వేల 600 రూపాయలు వసూలు చేసిందనీ, ఈ మొత్తం గృహ నిర్మాణ మండలి పేరిట బాంకులో భద్రంగా ఉన్నదని మంత్రి తెలిపాడు.

వడ్డేపల్లివద్ద గృహ నిర్మాణ పథకం చేపట్టేందుకు "హడ్కో" రు. 170 27 లక్షలు మంజూరు చేసిందని, ఈ పథకాన్ని హడ్కో 1984 జూలై 16న మంజూరు చేసిందనీ, కెండిడ్లు అందుకునేందుకు ఈ రోజు అఖరుతేదీ అని మంత్రి చెప్పాడు. ఈ పథకం క్రింద 156 ఎం.ఐ.జి. (2), 620 ఎం.ఐ.జి. (1) ప్లాట్లు నిర్మించబడతాయని మంత్రి చెప్పాడు.

రాష్ట్ర గృహనిర్మాణ మండలి రాష్ట్రంలోని 265 స్థలాలలో 1979-1982 వరకు జరిపిన డిమాండు సర్వే ప్రకారం 92,157 ఇళ్లు నిర్మించవలసి ఉన్నదనీ, 1982 నుండి సర్వేను అపివేయడం జరిగిందని మంత్రి చెప్పాడు.

కృష్ణా నదిపై రెండవ వంతెన

విజయవాడ వద్ద కృష్ణానదిపై రెండవ రోడ్డు వంతెన నిర్మాణానికి కేంద్రం అనుమతి యిచ్చిందని, కినకదుర్గ వారధి అనే పేరుతో నిర్మిస్తున్న ఈ వంతెన 1987 మార్చి నాటికి పూర్తి కాగలదని భావిస్తున్నట్లు శ్రీ ఆర్.వెంగారెడ్డి (ఇం.కాం) అడిగిన ఒక ప్రశ్నకు రవాణా మంత్రి ఇచ్చిన లిఖిత పూర్వక సమాధానంలో చెప్పాడు.

అసెంబ్లీ పరిశీలనలేనా? తె.దే. సభ్యుని సందేహం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 12 :

రెవిన్యూ శాఖ మంత్రి శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి నేడు శాసన సభలో తమ శాఖపద్దులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ సభ్యులు ప్రస్తావించిన పలు అంశాలను పరిశీలిస్తామని చెప్పారని ఆ ఆ పరిశీలనకు ఎంతసైం పడుతుందో నిర్దిష్టంగా చెప్పకూడా అని అధికార పక్ష సభ్యుడు శ్రీ సి. వి. కృష్ణారావు ప్రశ్నించాడు

చర్చకు మంత్రి సమాధానం ఇచ్చిన తర్వాత శ్రీ కృష్ణారావు లేచి మంత్రి ప్రతిదానికి పరిశీలిస్తామనే అన్నారని అఖరుకు వివరణలు అడిగితే కూడా పరిశీలిస్తామనే అన్నారని పరిశీలనకు సైం ఎంతో చెప్పాలని అడిగాడు. అప్పుడు మంత్రి వెంటనేలేచి అదికూడా పరిశీలిస్తామని అనడంతో సభలో నవ్వులు చెలరేగాయి.

మంత్రి అన్నింటికిపరిశీలనఅనేఅంటున్నారని ఈ పరిశీలన పక్కకు పెట్టి పని జరిగే విషయం చెప్పాలిఅన్నాడు.

మీరు అడిగిన ప్రతిదానికి హామీ ఇవ్వాలని కోరడం న్యాయం కాదు అని శ్రీ శ్రీనివాసులు రెడ్డి అన్నాడు.

రాష్ట్రపతి ముదుమలై పర్యటన రద్దు

ఉదక మండలం, సెప్టెంబరు. 12

వాతావరణం సరిగా లేనందున ముదుమలై అభయారణ్యానికి రాష్ట్రపతి శ్రీ జైల్ సింగ్ పర్యటన రద్దయింది, అని శ్రీ శ్రీనివాసులు రెడ్డి అన్నాడు.



డబిల్‌పురా ప్రజాస్వామ్య తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని 8వ తేదీన అధ్యక్షులు శ్రీ నాదెండ్ల భాస్కరరావు ప్రారంభించి, ప్రసంగిస్తున్న చిత్రం.

తుంగభద్ర కాల్వకు గండి

ఆదోని, సెప్టెంబరు 12:

ఈ నెల 8 వ తేదీన తుంగభద్ర కాల్వకు బళ్ళారి జిల్లా కుడుగోడు సమీపాన గండి పడడంతో అప్పటి నుండి ఇంత వరకు టి. బి. పి. ఉగువకాల్వకు నీళ్ళు లేని పరిస్థితి ఏర్పడింది. దానికి మూలంగా నాయమళ్ళ నాకి కార్యక్రమం నిలిచి పోయింది.

కాల్వ నీటిపై భూములకు కూడా నీరు అందని స్థితి ఏర్పడింది. దానితో పంటలు దెబ్బతినేఅవకాశముందని టి.బి.పి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ ప్రసాదరావు అన్నాడు. ఈ దినం లోగా మరమ్మతు జరుగుతుందని, శనివారం లోగా ఈ ప్రాంతానికి నీరు రావచ్చునని ఆయన చెప్పాడు. (కం)

వరంగల్, తిరుపతి, విజయవాడలలో ఎలక్ట్రానిక్ కాంప్లెక్స్‌లు : ఎన్టీఆర్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 12

విజయవాడ, తిరుపతి, వరంగల్ పట్టణాల్లో ఎలక్ట్రానిక్ సముదాయాలు నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు యీ వారం శాసనసభలో ప్రకటించాడు.

శ్రీ డి. చినమల్లయ్య (కమ్యూ) అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి లిఖిత పూర్వకంగా ఇచ్చిన సమాధానంలో ఈ విషయం వెల్లడించాడు. విజయవాడ, తిరుపతి, వరంగల్‌లలో నెలకొల్పే ఎలక్ట్రానిక్ సముదాయాల్లో టి. వి.లు రేడియాలు టు-ఇన్-వన్ రేడియో టేప్ రికార్డర్లు, ఎలక్ట్రానిక్ గడియారాలు, అలారంగడియారాలు, ఎలక్ట్రానిక్ విడిభాగాలు, తయారవుతాయని ముఖ్యమంత్రి తమ సమాధానంలో పేర్కొన్నాడు.

1987 మధ్యలో ఈ సముదాయాలు ఉత్పత్తి ప్రారంభిస్తాయని. దాదాపు పది వేల మందికి ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని ఉపాధి లభించగలదని ముఖ్యమంత్రి తెల్పాడు. ఎలక్ట్రానిక్ సముదాయాల ప్రాజెక్టు నివేదిక తయారవుతోందని, ఈ మాసాంతానికి సిద్ధంగా కాగలదని ముఖ్యమంత్రి తెలియ జేశాడు.

గిరిజనుల నిమిత్తం రు. 55కోట్ల పథకం

(1వ పేజీ తరువాయి)

పట్టణం, తూర్పు, పశ్చిమ గోదావరి, ఖమ్మం, అదిలాబాదు జిల్లాలలో పోడు వ్యవసాయం చేసే గిరిజనులు ప్రతి ముడేళ్ళ కొకసారి ఒక చోటి నుండి వరో చోటికి తమ వ్యవసాయాన్ని మారుస్తూ ఉంటారని మంత్రి చెప్పారు.

పోడు వ్యవసాయాన్ని గూర్చి జరిగిన సర్వే వల్ల 624 హెక్టార్లు స్వంతభూమిలో 9,823 హెక్టార్లు ప్రభుత్వ భూములలో, 33,691 హెక్టార్లు రిజర్వు అటవీ ప్రాంతంలో పోడు వ్యవసాయం సాగు చేస్తున్నట్లు వెల్లడైందన్నారు.

అందువల్ల వ్యవసాయాన్ని తరలించే పద్ధతిని తగ్గించి, గిరిజనులు ఆర్థికంగా లాభపడేందుకు పండ్ల తోటలు, సామాజిక అడవుల పెంపకాన్ని ప్రోత్సహించే ఒక పథకాన్ని చేపట్టామనీ, తదనుగుణంగా రూ 55.49 కోట్లు ఖర్చుకాగల ఒక పథకాన్ని కేంద్రప్రభుత్వ అనుమతి కోసం పంపామనీ, దానిని కేంద్రం సూత్రప్రాయంగా అంగీకరించి 84-85లో రూ 1.92కోట్లువిడుదల చేసిందని మంత్రి శ్రీ రామారావు వివరించాడు.

వర్తమాన సంవత్సరంలో ఈ పథకం క్రింద ఏడు జిల్లాలలో 9,360మంది గిరిజన కుటుంబాలకు ప్రయోజనం చేకూరేందుకు 9,360 హెక్టార్లలో ఈ పథకాన్ని చేపట్టాలని ప్రతిపాదించినట్లు ఆయన తెలిపాడు.

ఈ పథకంద్వారా ఏడవ ప్రణాళికలో 27,887 గిరిజన కుటుంబాలకు కుటుంబానికి ఒక హెక్టార్ వంతున కేటాయించాలని గూడా ఉద్దేశించినట్లు ఆయన చెప్పాడు.

●●●●●●●●●●●●●●

హైదరాబాద్, సెప్టెంబర్ 12

ఈ సంవత్సరం శారదా నవరాత్రులు ప్రారంభం సరస్వతీపూజ విజయదశమి విషయాలలో వందాంగకర్తల అభిప్రాయ భేదాలతో వ్రాశాడు. సామాన్యులకు దురవగాహనగా ఉంది, పైమూడు పండుగలకు శాస్త్రీయమయిన లేదీలను నిర్ణయించి ప్రమాణంగా పత్రికా ముఖమున తెల్పిన జిల్లాప తొంగిపోవునని శ్రీ గోలి రాధాకృష్ణమూర్తి విజ్ఞప్తి చేశాడు.

బెంగాల్‌లో కార్మికుల సమ్మె; పారజీవనం స్తంభన

కలకత్తా, సెప్టెంబర్ 12 :

పశ్చిమ బెంగాల్‌లో పారిశ్రామిక కార్మికులు 24 గంటల సార్వత్రిక సమ్మే గురువారం ఉదయం 6 గంటలకు ప్రారంభమైంది.

మూతపడిన ఫాక్టరీలను తిరిగి తెరవాలని, లాకవుట్లు, మూసివేయడాలను, లేఅఫ్‌లను, రిట్రెంచ్‌మెంట్లను, విస్తరించాలని, విదేశీపెట్టుబడుల దేశవాళీ పరిశ్రమలను రక్షించాలని రాష్ట్ర రంగంలో మరింత పెట్టుబడి పెట్టాలంటూ మొత్తం 13 కోర్కెలతో ఈ సమ్మె ప్రారంభించబడింది.

లక్షలాది కార్మికులు సమ్మెలో పాల్గొన్నందున రాష్ట్రంలోని అన్ని ఫాక్టరీలలో ఉత్పత్తి స్తంభించి పోయింది.

నిజానికి ఈ సమ్మె బెంగాల్ బంద్, కలకత్తాలోను, ఇతర పారిశ్రామికేతర పట్టణాలలో ప్రజాజీవనం స్తంభించిపోయింది. ట్రాములు, బస్సులు ఇతర అన్నిరకాల శకటాలు తిరగలేదు. సమ్మెను బలవరచేవారు రైలు మార్గంపై బైఠాయించడంతో సబర్బన్ రైలు సర్వీసులకు అంతరాయం కలిగింది.

రాష్ట్రమంతటా పరిస్థితి ప్రశాంతంగా వుంది, అల్లర్లు జరగవచ్చునుకున్న పారిశ్రామిక ప్రాంతాలలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసారు.

కలకత్తానగరంలో ట్రాములు, ఇతర అన్నిరకాల శకటాలు వీధుల్లో తిరగడం లేదు. దుకాణాలు, మార్కెట్లు మూసివేయబడినవి. నగరమంత శలవుదినంగా కన్పించింది.

అగ్నిమాపక దళం, ఆస్పత్రులు, విద్యుత్‌శాఖ, పాలు, మంచినీటిసరఫరా వార్తాసంస్థలు, వార్తాపత్రికలు, స్మశాన వాటికలకు సమ్మెనుండి మినహాయింపు ఇచ్చారు.

మొదట ట్రేడ్ యూనియన్‌లు సమష్టిగా ఈ సమ్మెకు పిలుపునిచ్చాయి. అయితే దరిమిలా ఐ.ఎన్.టి.యు.సి. పశ్చిమ బెంగాల్ విభాగం సమ్మెనుండి విరమించుకుంది. ఈ విభాగం అధ్యక్షుడు శ్రీ సుబ్రత ముఖర్జీ సమ్మెకు మద్దతుగానీ, వ్యతిరేకతను గాని ప్రకటించలేదు. అయితే కార్మికుల డిమాండ్లకు మద్దతును ప్రకటించారు, అన్ని ట్రేడ్ యూనియన్ల సమైక్య ఉద్యమాన్ని బలపరచారు.

శ్రీ ముఖర్జీ యూనియన్ కాంగ్రెసు (ఐ) నాయకత్వంలో వుంది, ఐ.ఎన్.టి.యు.సి, అదేశం మేరకు ఇది సమ్మెనుండి విరమించుకుంది, డిమాండ్లి గురించి ఈ నెల 17న ఢిల్లీలో కేంద్ర కార్మిక మంత్రికి ట్రేడ్ యూనియన్ ప్రతినిధులకు మధ్య జరిగే సమావేశంలో కూడ శ్రీ ముఖర్జీ యూనిటాన్ పాల్గొనడం లేదు.

హౌరా డివిజన్‌లో దూర ప్రాంతాల రైళ్ళను చాలా వాటిని ఎక్కడికక్కడే ఆపివేశారు. రైలు సర్వీసులకు అంతరాయం కలిగించేందుకు రైలు మార్గాలపై బైఠాయింపు ప్రదర్శనలు జరిపారు.

బండేల్ నుండి వయిహాతి వెళ్ళే రైలుపై ప్రదర్శకులు రాళ్లు విసిరారు.

కలకత్తా విమానాశ్రయం భవనాల ముందు, అక్కడి హోటల్ ముందు కార్మికులు పికెటింగ్ జరిపారు. దాంతో విమానాశ్రయంనుండి ఒక్క విమానం కూడా బయలుదేరి వెళ్ళలేదు, హోటల్‌లో బస చేసిన వైమానిక సిబ్బందిని, యితర అధికారులను ప్రదర్శకులు మొరాపోచేశారు.

విమాన ప్రయాణీకులంతా విమానాశ్రయంలో చిక్కుపడిపోయారు.

హుగ్లీ నది గట్టున వున్న 44 జూట్ మిల్లులు మూతపడ్డాయి. కార్మికులు పని లోకి రాకపోవడమే యిందుకు కారణం. హౌరా చుట్టుప్రక్కలవున్న ఇంజనీరింగ్ పరిశ్రమలన్నీ పూర్తిగా స్తంభించిపోయాయి.

దుర్గాపూర్, అసన్‌సోల్ ఉక్కు కర్మాగారాల కార్మికులు యితర ఫాక్టరీల కార్మికులు కూడా సమ్మెలో పాల్గొన్నారు. హల్దియా చమురుపుద్ధి కర్మాగారం, ఎరువుల ఫాక్టరీ తదితర పరిశ్రమల కార్మికులు కూడా సమ్మె చేస్తున్నారు.

200 కన్నా లేయారు లోటలు ఇవాళ మూతపడ్డాయి. 2 లక్షల మంది కార్మికులు పనిలోకి రాలేదు.

కె. సి. కాలువకు కృష్ణా జలాల మళ్లింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 12:

శ్రీశైలం కుడిగ్రాంది కాలువ ద్వారా కె.సి.కాలువ ఆయకట్టుకు పది శతకోటి ఘనపుటడుగుల కృష్ణాజలాలను మళ్ళించే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని భారీ మధ్యతరహా నీటిపారుదల శాఖామంత్రి శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి తెలిపాడు.

శాసనసభలో గురువారం ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ సి.రామచంద్రయ్య అడిగిన ప్రధాన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ కె.సి.కాలువ ప్రాంతాన్ని ప్రపంచ బాంకు బృందం ఏప్రిల్ 26-27 తేదీలలో సందర్శించారని చెప్పారు.

కర్నూలుజిల్లాలోని తాడిచెర్ల, కడప జిల్లాలోని బాపాడు కాల్వలు చెడిపోయి ఉన్నందున నీటిని కేంద్ర ప్రభుత్వానికి చెందిన జాతీయ జలయాజమాన్య ప్రాజెక్టులో చేర్చించవలసిందిగా ప్రపంచ బాంకు బృందం సిఫార్సు చేసిందని మంత్రి చెప్పాడు.

అలగనూరు రిజర్వాయర్ నిర్మాణానికి సాధ్యాసాధ్యాల నివేదిక 1982 అక్టోబర్‌లో ప్రభుత్వానికి అందిందనీ సవివర మైన దర్యాప్తుకు ఉత్తర్వులు జారీ చేస్తున్నామని అనుబంధ ప్రశ్నలకు జవాబుగా శ్రీ కృష్ణమూర్తి చెప్పాడు.

శ్రీ రాంభూపాల్‌చౌదరి అడిగిన ఉప ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ కాలువల ఆధునికీకరణ పథకంలో కె సి. కాలువను చేర్చడం జరిగిందనీ దీనిని కేంద్రజల సంఘానికి పంపిస్తామని మంత్రి తెలిపారు.

అంతకుముందు ప్రధాన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ నీటిని సాధ్యమైనంత తక్కువవినియోగించుకొనేందుకు ఎక్కువ ఆర్థికభారం లేకుండానే నీటిపారుదల వ్యవస్థను మెరుగుపరచేందుకు మంచి అవకాశం ఉన్నట్లు ప్రపంచ బాంకు బృందం అభిప్రాయపడిందని చెప్పాడు.

పోర్చుగల్‌లో రైళ్లుఢీ: 150 మంది మృతి

లిస్బన్, సెప్టెంబరు 12:

గత సాయంత్రం లిస్బా పట్టణానికి సమీపంలో రెండు రైళ్ళు ఎదురెదుగుగా వచ్చి గ్రుద్దుకున్న మోర ప్రమాదంలో 150 మంది చనిపోయారని అగ్నిమాపక దళాధిపతి ఇవాళ ప్రకటించాడు.

800 మంది దాకా చనిపోయి వుంటారని యింతకు ముందు వేసిన అంచనాలు అతిశయోక్తులని ఆయనఅన్నాడు.మృతుల సంఖ్య 200 దాకా పెరగవచ్చునన్నాడు.

కాలిపోయిన శకలాలలో కొందరి శవాలు వున్నాయనీ, వాటిలో రెండు రైళ్ళ డ్రయివర్ల శవాలు కూడా వున్నాయని ఆయన చెప్పాడు,

తన బోగీకి ముందున్న మూడు బోగీలలో మంటలు లేవాయని, అవి పూర్తిగా కాలిపోయాయని ఎవరయినా పడిన వాలా మందిని విసూ ఆస్పత్రులకు ప్రతికి ఉంటారని తాను అనుకోవడం లేదని ఎక్స్‌ప్రెస్ టికెట్ కలెక్టరు విలేకరులకు చెప్పాడు. రెండు రైళ్లు గ్రుద్దుకోగానే తాను తన బోగీ నుండి బయటకు దూకానని, యిద్దరు ప్రయాణీకులను కూడ బోగీ నుండి బయటకు లాగానని ఆయన చెప్పాడు.

ప్రమాదానంతరం చీకటి అయినందున హెలికాప్టర్ల నుండి రైళ్ళ శిథిలాలపైకి లైట్లు వేసి ఎవరయినా బ్రతికి వుంటే వారిని రక్షించేందుకు వెతికారు. అగ్నిమాపక దళం వారు కూడా మంటలు నార్పుతూ ఎవరయినా బ్రతికి వుంటే రక్షించాలని వెతికారు కానీ ప్రయోజనం లేకపోయింది.

ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారిని ఇతర పట్టణాలలోని ఆస్పత్రులకు తరలించారు. రక్తదానానికి విజ్ఞప్తులు చేశారు.

ఇటలీకి చెందిన ఒక జంట రైలు బోగీ కిటికీ గుండా బయటపడి తప్పించుకున్నారు.

రైళ్లు గ్రుద్దుకోగానే పెద్దగా దవ్వడు అయిందని, ఆ వైపు చూసేసరికి మంటలు, పొగ లేవాయని, సహాయపడేందుకు వెంటనే అక్కడికి పరిగెత్తానని రైలు మార్గం వెంట నడిచి వెళ్తున్న ఒక వ్యక్తి చెప్పాడు.

ఈ ఏడాది పోర్చుగల్‌లో ఇది 18వ రైలు ప్రమాదం. 1984లో 19 రైలు ప్రమాదాలు సంభవించగా 28 మంది చనిపోయారు. 166 మంది గాయపడ్డారు.

హోటలును అక్రమంగా కూల్చినందుకు నిరసనగా కూరగాయల మార్కెట్ బంద్

సిద్దిపేట, సెప్టెంబరు 12 :

స్థానిక కూరగాయల మార్కెటులో శ్రీ జి. నాగభూషణం హోటలును పదో తేదీన మున్సిపాలిటీవారు కూల్చివేసినందుకు నిరసనగా వదకొండో తేదీన కూరగాయల వర్తకులు బంద్ పాటించారు, ఈ కూల్చివేత అక్రమమంటూ వారు ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు.

స్థానిక పాతగంజ్ కూరగాయల మార్కెటులో శ్రీ నాగభూషణం పదిహేనేళ్ళ క్రితం మునిసిపల్ స్థలాన్ని అద్దెకు తీసుకుని షెడ్డు నిర్మించుకున్నాడు. ఆ షెడ్డులో స్థానివాసం ఏర్పరచుకుని హోటలు నడుపుకుంటున్నాడు. మునిసిపాలిటీకి నెలకు రు. 20 చొప్పున అద్దె గూడా చెల్లిస్తున్నాడు, హోటలు నడుపుకోవడానికి లైసెన్సు తీసుకున్నాడు ఆ లైసెన్సును 1986 మార్చివరకు రెన్యువల్ చేయించుకున్నాడు.

మునిసిపల్ స్థలానికి 1986 జనవరి వరకు కిరాయి కూడా చెల్లించాడు.

మునిసిపల్ అధికారులు తొమ్మిదో తేదీన రంగయ్య పేరిట ఇంగ్లీషులోవున్న నోటీసును శ్రీ నాగభూషణం అంగీకారం కొరకు రాని నాగభూషణం ఆ నోటీసును తీసికెళ్ళి చకిలంకు చూపించాడు. నోటీసు రంగయ్యపేర వున్నదని, 24 గంటలలోగా హోటలు ఖాళీ చేయాలని తెలిపారని చెప్పాడు. నోటీసు తన పేర లేనందుకు దానిని పదో తేదీన మునిసిపాలిటీకి వాపస్ చేశాడు.

మునిసిపాలిటీ వారు తమకు తిరిగొచ్చిన నోటీసు మీద ఎం. రంగయ్య తర్వాత జి. నాగభూషణం పేరును చేర్చి పదో తేదీ వరకు మళ్ళీ నాగభూషణానికి యిచ్చారు. నోటీసులో యిచ్చిన గడువుకు ముందే ఆదివారం సాయంత్రం మునిసిపల్ సిబ్బంది ట్రాక్టరులో వచ్చి హోటలు షెడ్డును కూల్చేశారని శ్రీ నాగభూషణం ఆరోపించాడు. సామానును ట్రాక్టరులో వేసుకుని వెళ్ళాలని చెప్పారు. కూల్చివేత సమయంలో మునిసిపల్ సిబ్బంది. నిర్దాక్షిణ్యంగా ప్రవర్తించారని చెప్పాడు.

షెడ్డులోని స్త్రీలు, పిల్లలు భయభ్రాంతులై ఏడుస్తూ బయటికి వచ్చారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. షెడ్డులో వున్న నాలుగు తులాల బంగారం, 13 తులాల వెండి సామగ్రి, రేడియో, టేప్ రికార్డులు, గడియారం, సుమారు 15 వేల నగదు, బట్టలు, యితర వస్తువులు కాగితాలన్నీ మునిసిపల్ సిబ్బంది తీసికెళ్ళారని శ్రీ నాగభూషణం చెప్పాడు.

హోటలు షెడ్డు కూల్చివేతకు ముందు కార్పొరేటు శ్రీ ఎం. నిరాజుద్దీన్ ఆ విషయాన్ని కమిషనరు దృష్టికి తెచ్చాడు. హోటలును అక్రమంగా కూల్చివేసిన సిబ్బందిపై చర్య తీసుకోవాలని, బాధితునికి నష్టపరిహారం చెల్లించాలని ఆ కౌన్సిలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

నిజాంసాగర్ ప్రాజెక్టు రైతులకు మంత్రి హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 12:

వర్షాభావం మూలంగా నిజాంసాగర్ ప్రాజెక్టులకు తక్కువనీరు వదలబడుతున్నదనీ 4,5 రోజుల్లో భారీ వర్షాలు పడవచ్చని వాతావరణ పరిశోధనశాఖ తెలియజేసిందని ఎమైనప్పటికీ, రైతాంగాన్ని ఆదుకోడానికి ప్రభుత్వం అన్ని చర్యలు గైకొంటుందని భారీ నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి గురువారం ఉదయం శాసన సభలో తెలియజేశాడు.

సర్వశ్రీ ఎస్. వి. ఎల్. నరసింహారావు వి. పండరి, వై. శ్రీనివాసరెడ్డి ఎం. వెంకటేశ్వరరావు (తె. దే) సభ్యులు నిజాంసాగర్ ప్రాజెక్టు పైట్లు ఎండి పోవడం గురించి మంత్రి దృష్టికి తెచ్చారు.

భారీ నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి ఒక ప్రకటన చేస్తూ అగస్టు 1 నుండి నిజాంసాగర్ ప్రధాన కాలువలలోకి నీరు వదలబడిందని 21-8-85 నాటికి రిజర్వాయర్‌లో నీటిమట్టం 1389 అడుగులు వుందని ఈ పరిస్థితి దృష్ట్యా వి. కోసు ప్రాంతంలో చెరుకునాట్లు వేయరాదని రైతులను హెచ్చరించడం జరిగిందని అన్నాడు.

రిజర్వాయర్‌లో నీటి మట్టం తక్కువగా వున్నందున, కాల్వలలోకి తక్కువ నీరు వదులుతున్నట్లు మంత్రి చెప్పాడు. పెద్ద తరహా నీటి కాలువలలోకి రోటేషన్ పద్ధతిలోను చిన్న కాలువలకు ఆర్డర్ పద్ధతిలో సాగుకు నీటి సరఫరా చేసినట్లు మంత్రి తెల్పాడు. 5-9-85 నాటికి రిజర్వాయర్ పరిమాణం 1401 మిలియన్ల ఘనపుటడుగులు కాగా దానిలో నీటి మట్టం 1381.50 అడుగులు వుందని మంత్రి చెప్పాడు. ప్రకృతి కరుణించి వర్షాలు పడితేగాని పరిస్థితి మెరుగు కాదని శ్రీ కృష్ణమూర్తి చెప్పాడు.

6-9-85 జరిగిన సమావేశంలో నీటి మట్టం 1390 అడుగులకు తగ్గితే కాలువలు మూసివేయాలని నిర్ణయించినట్లు మంత్రి తెల్పాడు. ఆ ప్రకారం గత 6న కాలువలు మూసివేశామని మంత్రి తెల్పాడు. ఆ ప్రకారం రిజర్వాయర్‌లోకి వచ్చు నీటి ప్రవాహం పెరిగాక కాల్వలు తెలుస్తానని శ్రీ కృష్ణమూర్తి ప్రకటించాడు.

అంతకుముందు శ్రీ ఎస్.వి.ఎల్. నరసింహారావు (తె దే) మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన టేల్ ఎండ్ లో వర్షాలు లేనందున నిజాంసాగర్ నీటిమట్టం పెరగడంలేదని అన్నాడు. పూర ఎండిపోయి రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారనీ, బావులకు యిద్దరు ప్రతి పంపుకై విద్యుత్ కనెక్షన్లు యివ్వాలని అయన కోరాడు.

10 వేల ఎకరాల పైరుకు ప్రమాదం ఏర్పడినట్లు కలెక్టర్ నుంచి నివేదిక అందినట్లు మంత్రి తెల్పాడు.

లక్ష ఎకరాల్లో మొక్కజొన్న పైరు ఎండిపోయిందనీ బావులకు విద్యుత్ కనెక్షన్లు యివ్వాలని శ్రీ ఎం. వెంకటేశ్వరరావు (తె.దే.) కోరాడు.

ముడి చమురు ధరల తగ్గింపు

టోకియో, సెప్టెంబరు 12

అమెరికా బరోపాదేశాలకు ఎగుమతి చేసే ముడిచమురు ధరలను తగ్గించేందుకు సౌదీ అరేబియా అంగీకరించింది.

ఎన్.ఎఫ్.సి. కాలనీకి శంకుస్థాపన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 12:

న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్సు ఉద్యోగుల గృహనిర్మాణ సంస్థ నిర్మించనున్న ఇళ్ళ కాలనీ "ఎన్. ఎఫ్. సి. నగర్"కు ఎన్.ఎఫ్.సి. చీఫ్ ఎగ్జిక్యూటివ్ శ్రీ కె.బలరామమూర్తి ప్రారంభోత్సవం చేశారు.

రంగారెడ్డి జిల్లాలోని ఘటకేసర్‌లో 151 ఎకరాల స్థలాన్ని ఎన్. ఎఫ్. సి. సమీపాన రు. 40 లక్షలకు కొనుగోలు చేసిందనీ 15508 మైగా ప్లాట్లు లభిస్తాయని శ్రీ బలరామమూర్తి ఈ సందర్భంగా ప్రసంగిస్తూ అన్నారు.

టాంకుబండ్‌లో గుర్తు తెలియని యువకుడి మృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 12:

స్థానిక హుసేన్‌సాగర్‌లో 30 ఏళ్ళ యువకుడి మృతదేహాన్ని తరలించినట్లు రామ్‌గోపాల్‌పేట పోలీసు స్టేషన్ శ్రీ ఎం. ఎ. హమీద్ చెప్పాడు.

మృతి దేహాన్ని ఇంకా గుర్తించలేదనీ, గాంధీ ఆస్పత్రిలోని మార్చురీలో భద్రపరిచామని ఆయన తెలిపాడు.

చనిపోయిన వ్యక్తి నల్లటి రంగులో ఉన్నాడనీ, ట్రౌజర్ తప్ప ఒంటిమీద మరే బట్టలులేవని శ్రీ హమీద్ వివరించాడు. ఈత కోసం వచ్చి ఆ యువకుడు చనిపోయివుండివచ్చనీ అతను హిందూ మతానికి చెందిన వాడిగా కన్పించాడని ఇన్‌స్పెక్టర్ తెలిపాడు.

అయ్యప్పరెడ్డి రాజీనామాకు డిమాండ్

ఆదోని, సెప్టెంబరు 12

పార్లమెంటు సభ్యుడు శ్రీ అయ్యప్ప రెడ్డి ఇక్కడికిరాగానే శ్రీ అదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఆయనకు వ్యతిరేకంగా ప్రదర్శన నిర్వహించారు. ఎన్నికల వాగ్దానాలు నెరవేర్చని ఎంపి శ్రీ అయ్యప్పరెడ్డి రాజీనామా చేయాలంటూ ప్రదర్శకులు నినాదాలు చేశారు.

ఆదోని తాలూకా పెద్దహరివాణం గ్రామంలో ప్రముఖ విద్యాలయంలో గత మూడేళ్లుగా శ్రీ అదినారాయణరెడ్డి పేరు కలిగిన తరగతుల విద్యార్థుల హాస్టలు నిర్వహిస్తున్నారు. ఈ హాస్టలును పాంపిత సంక్షేమశాఖకు అదలాయించాలని జిల్లాలో కోరారు. గత పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తెలుగు దేశం నాయకులు, అర్యర్థులు హాస్టలును పాంపిక సంక్షేమ శాఖకు మార్పించ గలమని హామీఇచ్చారు. అయితే ఇప్పటి వరకూ వారు తమ హామీని నిలబెట్టు కోలేదు.

ఇందుకు నిరసనగా శ్రీ అదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో 40 మంది హాస్టలు విద్యార్థులు నిరసన ప్రదర్శన నిర్వహించి అయ్యప్పరెడ్డి రాజీనామా చేయాలంటూ నినాదాలుచేస్తూ పార్లమెంటుకు వినతిపత్రం సమర్పించారు. ఇప్పటికయినా హాస్టలు నిర్వహణను పాంపిక సంక్షేమ శాఖకు అప్పగించాలని కోరారు.

మహారాష్ట్ర బృందం

మహారాష్ట్రలోని సాంగ్లీ జిల్లా ఇస్లాంపూర్ వ్యవసాయ మార్కెటు కమిటీ అధ్యక్ష కార్యదర్శులతో సహా మొత్తం 16 మంది సభ్యులు ఆదోని మార్కెటు కమిటీ పనితీరు పరిశీలనకోసం ఇక్కడికివచ్చారు. స్థానిక మార్కెటు కమిటీ చైర్మన్ శ్రీమతి కె. వనజారెడ్డి, కార్యదర్శి శ్రీ రత్నారెడ్డివారికి స్వాగతం పలికారు. మార్కెటు యార్డులో పత్తి, వేరుశెనగ, తిమిరి పదుకుల పెందిరు పద్ధతి లావాదేవీలను, మార్కెటు ప్రగతిని పరిశీలనబృందం అధ్యయనం చేసింది.

అంతకుముందు పరిశీలక బృందం సభ్యులు కర్నూలుజిల్లాలోని రాయచూరు, గంగావతి మార్కెట్లు, అక్కడి అమలులో వున్న స్వేచ్ఛా మార్కెటు పద్ధతి, ఆదోనిలో పెందిరు పద్ధతిమీద జరిగే కొనుగోళ్ళగురించి చర్చించారు. ఒక మహిళ అజమాయిషీలో మార్కెటు కమిటీ సాధించిన ప్రగతి, అమలులోవున్న పెందిరు పద్ధతి తమకు సంతృప్తి కలిగించాయని సభ్యులు తెలిపారు. (కం)

పెంచినఆస్తి పన్నుపై కేసులు కొట్టివేత

వరంగల్, సెప్టెంబరు 12

వరంగల్ మునిసిపాలిటీ ఇటీవల పెంచిన ఆస్తి పన్నులపై వసూలు చేస్తూ జిల్లా ప్రిన్సిపల్ మేజిస్ట్రేట్ కోర్టులో దాఖలయిన పన్నెండు కేసులను కొట్టి వేసింది.

పిటిషనర్లు ప్రస్తుతం చెల్లిస్తున్న పన్నులు, పెంచిన పన్నుల్లో నాల్గింట మూడోవంతు మొత్తాన్ని డిపాజిట్‌చేసి అపీలేట్ కమిషనర్‌కు దాఖలు చేసుకోవాల్సిందిగా జిల్లా ప్రిన్సిపల్ మేజిస్ట్రేట్ శ్రీ భూపతిరెడ్డి ఆదేశించాడు.

పన్నులు పెంచుతూ వరంగల్ మునిసిపాలిటీ జారీ చేసిన ప్రత్యేక నోటీసులు సక్రమమేనని జడ్జి తీర్పు చెప్పారు.

మున్సిపాలిటీ తరపున శ్రీ వై. లక్ష్మీకాంతరావు వాదించగా, 12 మంది పౌరుల తరపున సభ్యుడు ప్రముఖ న్యాయవాదులు వ్యాజ్యాలను నిర్వహించారు. (వి)

అనంతపురం మునిసిపల్ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన శ్రీ బి.ఎం. గౌస్ అహమ్మద్

అసెంబ్లీలో పద్దుల ప్రతిపాదన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 12

రెవిన్యూ మంత్రి శ్రీ ఎన్. శ్రీనివాసులు రెడ్డి జిల్లా పరిషత్తుల శాఖకు, 54 కోట్ల 19 లక్షల 99 వేలు, భూమి శిస్తు శాఖకు 11 కోట్ల 67 లక్షల 65 వేల, స్టాంపులు, రిజిస్ట్రేషన్‌కు రూ. 6 కోట్ల 23 లక్షల 45 వేల 800 రూపాయలు, ప్రత్యేక పై పరీక్షల్ల సహాయం కింద 1/ కోట్ల 64 లక్షల 78 వేల రూపాయలను మంజూరు కోరుతూ నేడు శాసన సభలో పద్దులను ప్రతిపాదించారు.

సహాయం పునరావాసానికి 2 కోట్ల 8 లక్షల 43 వేల రూపాయల మంజూరు కోరుతూ కూడా ఆయన పద్దును ప్రతిపాదించారు.



గుంతకల్లు కె.ఎస్.పి. ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి సంఘం చైర్మన్ శ్రీ పి. యుగంధర్ రెడ్డి కళాశాలఎన్నికలు

గుత్తి, సెప్టెంబరు 12.

గుంతకల్లు ఎస్. కె. పి. కళాశాల విద్యార్థిసంఘ ఎన్నికలలో చైర్మన్‌గా శ్రీ యుగంధరరెడ్డి, కార్యదర్శి శ్రీ జగన్నాథ్, సహాయకార్యదర్శిగా శ్రీ నారాయణస్వామి, లలితకళా కార్యదర్శిగా శ్రీ అశోక్, సహాయ కార్యదర్శిగా శ్రీ హరిశ్చంద్ర, సైన్సు కార్యదర్శిగా శ్రీనారాయణస్వామి సహాయకార్యదర్శిగా శ్రీ రవిప్రసాద్, హ్యూమానిటీస్ కార్యదర్శిగా శ్రీ విజయకుమార్, లాంగ్వేజస్ కార్యదర్శిగా శ్రీ హమీద్, సహాయకార్యదర్శిగా శ్రీ నాగరాజు, ఎస్. ఎస్. లీగ్ కార్యదర్శిగా శ్రీ రాజశేఖరరెడ్డి, మహిళా కార్యదర్శిగా లక్ష్మీదేవి, సహాయకార్యదర్శిగా అమరకళ ఎన్నికయ్యారు. (కం)

ఆశయ సాధనకు అరాచక చర్యలు తోడ్పడవు

వరంగల్, సెప్టెంబరు 12:

హింసాయుత పద్ధతులద్వారా తీవ్రవాదులు ప్రభుత్వాన్ని దీకాకువరచలేరని మాజీ మంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి ఒక ప్రకటనలో తెలిపారు. అరాచక చర్యలద్వారా వారి ఆశయం నెరవేరబోదన్నారు. కాజీపేట రైల్వే స్టేషనులో తీవ్రవాదులు కాల్చిచంపిన ఎస్. ఐ. శ్రీ యాదగిరిరెడ్డికి జోహార్లుఅర్పిస్తూ ఆయన కుటుంబానికి సానుభూతిని ప్రకటించారు.

శ్రీ యాదగిరిరెడ్డిమీద జరిగిన దాడి సందర్భంగా గాయపడి స్థానిక ఎం.జి.ఎం. ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న తొమ్మిదుగురిని శ్రీ హయగ్రీవాచారి పరామర్శించారు. మాజీమంత్రి ఆస్పత్రికి వెళ్ళినప్పుడు అయనవెంట జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ వరదాచారి ఇతరులు వున్నారు. తీవ్రవాదులు దీపావళి టపాకాయలు పేల్చినట్టు టపటపా 40 బాంబులదాకా పేల్చారని ఆస్పత్రిలో ఓదార్పు పొందుతున్నవారు తనకు తెలిపారని చెప్పారు.

తెలుగుదేశం ప్రభుత్వ వైఫల్యానికి ఎన్‌ఐ హత్య సంఘటనను ప్రబల కార్యాలుగా చెప్పుకోవచ్చునని శ్రీ హయగ్రీవాచారి అభిప్రాయపడ్డారు. ఈదాడుల సంఘటనను ముక్తకంఠంతో ఖండించాల్సిన బాధ్యత ప్రజాస్వామ్య వాదులందరిమీదావుందన్నారు. బాధితులను పరామర్శించి వారికి ప్రభుత్వపరంగా సహాయం అందజేయడానికి రాష్ట్ర హోం మంత్రి శ్రీ వసంతనాగేశ్వరరావు వెంటనే వరంగల్లుకు రావాలని డిమాండు చేశారు.

ఖాది ఉత్పత్తుల రిబేటు హెచ్చింపు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12

నూలు, సిల్కు, పూలు ఖాది, పోలీ వస్త్రాలు, కంబళ్ళ అమ్మకంలో రిబేటు శాతం, ఆ అమ్మకాల వ్యయాలను పెంచే ప్రతిపాదనను కేంద్ర అర్థమంత్రి (శ్రీ) విశ్వనాథ ప్రతాప్‌సింగ్ అంగీకరించారు.

ఈ ప్రతిపాదనను అనుసరించి 1985-86 సంవత్సరంలో నూలు ఖాదీ ఉత్పత్తులపై 15 శాతం అమ్మకం రిబేటు. 60 రోజులపాటు 10 శాతం ప్రత్యేక రిబేటు అదిస్తాయి. ప్రస్తుతం యీ రిబేట్లు ఇరవై 10 శాతం మాత్రమే వున్నాయి.

గత సం॥రం 30 రోజులకు 20 శాతం ప్రత్యేక రిబేటువున్న పోలీ వస్త్రాలు యిప్పుడు 90 రోజులపాటు 20 శాతం ప్రత్యేక రిబేటు పొందుతాయి.

ఈ నిర్ణయాలు 1984 లో 166 కోట్ల రూపాయల అమ్మకం వున్న ఖాదీ వస్త్రాలను యీ సంవత్సరం 208 కోట్ల రూపాయలకు చేర్చటానికి ఉపయోగిస్తామని వూహిస్తున్నారు.

సర్కార్స్ ఇంజనీరింగ్ కాలేజి - మచిలీపట్నం-521001.ఎ.పి

(వ్యవస్థాపకులు : ఎస్. టి. జ్ఞానప్రకాశం)

ఎ. ఎం. ఐ. ఇ. ఇంజనీరింగ్ కోర్సు - బి. ఇ. డిగ్రీతో సమానము

ఆంధ్రప్రదేశ్‌లో 1955లో స్థాపించబడి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములచే బి. ఇ. డిగ్రీతో సమానముగ రికగ్నైజుడ్ కాబడిన ఎ. ఎం. ఐ. ఇ పరీక్షలకు ఎసంబ్లీస్, ప్రాక్టికల్ ట్రయినింగ్, లేబరేటరీ హాజరు సమగ్ర శిక్షణ ఇచ్చు పుల్ టైమ్ కాలేజి. కోర్సు వ్యవధి 5 సం॥రాలు. కనీసార్హత ఇంటర్ ఎం.పి.సి. క్లాసులు జరుగుచున్నవి. ప్రాస్పెక్టస్, అప్లికేషన్ పొందుటకు రూ. 5/- ఎం.ఒ. చేయవలెను. అడ్మిషన్ స్వయముగా వచ్చి పొందవచ్చును.

ప్రిన్సిపాల్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రకటన

జి. ఓ. ఆర్. టి. నం. 777 ఐ మరియు పి.

(ప్రాజెక్టు వింగ్) శాఖ, తేదీ: 21.8.85

2—ఎ ఫారము

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన కడప జిల్లా, పోరుమామిళ్ళ మండలం, శిద్దవరము గ్రామములో ఉన్న భూమి ప్రజాహిత కార్యాలకు అంటే బ్రహ్మసాగర్ ఎడమ కాల్వ నిమిత్తం అవసరమైనట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున 1923, భూసేకరణ చట్టంలోని 1923లో 38వ చట్టం ద్వారా సవరించిన విధంగా ఉండే 1894. భూసేకరణ చట్టంలోని 4వ విభాగపు (1)వ ఉపవిభాగంలోని నిబంధనల మేరకు ఆ విషయం గురించి అందుకు సంబంధించిన జారందరి ఎడక నిమిత్తం ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమయింది. ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు, చట్టంలోని 4వ విభాగపు (2) ఉప విభాగం ద్వారా లభ్యమైన అధికారాలను వినియోగించేందుకు ప్రత్యేక ఉపకలెక్టరు భూసేకరణ, తెలుగు గంగ ప్రాజెక్టు, కడప వారికి ఇందుమూలముగ అధికారమిస్తున్నారు.

ఆ చట్టంలోని 17వ విభాగపు (4)వ ఉపవిభాగంక్రింద ఈ విషయంలో సత్వరమే తర్క తీసుకోవాల్సిన అవసరం వున్న దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు చట్టంలోని 5.ఎ విభాగపు నిబంధనలు ఈ విషయానికి వర్తించరాదని ఇందుమూలముగా ఆదేశిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా : కడప — మండలము : పోరుమామిళ్ళ

గ్రామము : శిద్దవరము — రీలు నం॥ 11

మెట్ట లేక మాగాణి	సర్వే నంబరు	పట్టాదారుని పేరు/ అనుభవదారుని పేరు	విస్తీర్ణం
సర్కారు పుంత	367/1	పాంగొలను తిమ్మారెడ్డి/ పాంగొలను సుబ్బమ్మ	1.01
"	368/2	పాంగొలను తిమ్మారెడ్డి/ పాంగొలను సుబ్బమ్మ	2.70
"	363/1	పువ్వల శేషమ్మ పన్నపురెడ్డి రామక్రిష్ణారెడ్డి పక్కీరారెడ్డి/ పన్నపురెడ్డి పక్కీరెడ్డి " లక్ష్మీరెడ్డి " నారాయణరెడ్డి " రామిరెడ్డి " జాంకిరెడ్డి	1.77
"	366/2ది	జాంద్ర లక్ష్మయ్య కొండయ్య వెంగయ్య కటారు వెంకటయ్య/ జాంద్ర వెంకయ్య రామయ్య చిన్నయ్య	0.05
		మొత్తం :	5.53

(సం.) కె. కృష్ణయ్య.

ప్రభుత్వ సహాయ కార్యదర్శి.

KA.6

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రకటన

జి.ఓ.ఆర్.టి. నం. 764 ఇరిగేషన్ ప్రాజెక్టు, శాఖ

డిపార్టుమెంటు. తేదీ: 20.8.85

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన కడప జిల్లా, కడప తాలూకా మామిళ్ళపల్లి గ్రామములో ఉన్న భూమి ప్రజాహిత కార్యాలకు అంటే తెలుగుగంగ ప్రాజెక్టు నిర్మాణం నిమిత్తం అవసరమైనట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావించినందున 1923 భూసేకరణ (సవరణ) 1923లో 38 వ చట్టముద్వారా సవరించిన విధంగా ఉండే 1894 భూసేకరణ చట్టంలోని 4వ విభాగపు (1)వ ఉపవిభాగంలోని నిబంధనల మేరకు ఆ విషయం గురించి అందుకు సంబంధించిన జారందరి ఎడక నిమిత్తం ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమయింది. ఆంధ్రప్రదేశ్ గవర్నరు గారు, చట్టంలోని 4వ విభాగపు (2 వ ఉప విభాగం ద్వారా లభ్యమైన అధికారాలను వినియోగించేందుకు ప్రత్యేక ఉపకలెక్టరు (భూసేకరణ) తెలుగుగంగ ప్రాజెక్టు కడపకు అయన నిబ్బందికి, వారికి ఇందుమూలముగా అధికారమిస్తున్నారు.

ఆ చట్టంలోని 17వ విభాగపు (4)వ ఉప విభాగం కింద ఈ విషయంలో సత్వరమే తర్క తీసుకోవాల్సిన అవసరం వున్న దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు చట్టంలోని 5.ఎ విభాగపు నిబంధనలు ఈ విషయానికి వర్తించరాదని ఇందుమూలముగా ఆదేశిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా : కడప — మండలం : బీరంగొట్టు దిన్నె

గ్రామము : మామిళ్ళపల్లి — రీలు నం.

సర్వే నం.	మెట్ట లేక మాగాణి	పట్టాదారుని పేరు/ అనుభవదారుని పేరు	విస్తీర్ణం
13/2	సర్కారు పుంత	పన్నపురెడ్డి పిచ్చిరెడ్డి తనకంటి పరమేశులు చెవుల సుబ్బయ్య గాదెల సుబ్బయ్య/ జి. శ్రీరాములు మరియు ఇతరులు	2.06
14	"	పీమవరపు గంగిరెడ్డి/ పి. గంగిరెడ్డి	0.77
15/1	"	పట్టి గంగిరెడ్డి శీల రామమ్మ/ యం. పాంబిడారెడ్డి	0.65
15/2	"	తనకంటి పరమేశులు/ తనకంటి పరమేశులు	0.26
30	"	పట్టి గంగిరెడ్డి శీల రామమ్మ/ యం. పాంబిడారెడ్డి	0.51
31/2	"	పన్నపురెడ్డి కృష్ణారెడ్డి పురవ పిర్రిరెడ్డి పాంగొండయ్య/ పన్నపురెడ్డి కృష్ణారెడ్డి	0.57
		మొత్తం :	4.56

కె. కృష్ణయ్య.

ప్రభుత్వ సహాయ కార్యదర్శి.

KA.1

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రకటన

జి. ఓ. ఆర్. టి. నం. 762 ఐ మరియు పవర్

[ప్రాజెక్టు వింగు] శాఖ, తేది. 20.8.85

2—ఎ ఫారము

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్ట పరచిన కడప జిల్లా, పైదుకూరు మండలము మిట్టమానిపల్లి గ్రామములో ఉన్న భూమి ప్రజాహిత కార్యాలకు అంటే బ్రహ్మసాగరుగారు ప్రధాన కాల్వ ప్రవేశం నిమిత్తం అవసరమైనట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావించినందున 1923, భూసేకరణ (సవరణ) చట్టం 1923లో 38వ చట్టం ద్వారా సవరించిన విధంగా ఉండే 1894. భూసేకరణ చట్టంలోని 4వ విభాగపు (1)వ ఉప విభాగంలోని నిబంధనల మేరకు ఆ విషయం గురించి అందుకు సంబంధించిన జారందరి ఎడక నిమిత్తం ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమయింది. ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు, చట్టంలోని 4వ విభాగపు (2) ఉప విభాగం ద్వారా లభ్యమైన అధికారాలను వినియోగించేందుకు ప్రత్యేక ఉపకలెక్టరు భూసేకరణ, తెలుగుగంగ ప్రాజెక్టు, కడప వారికి ఇందుమూలముగా అధికారమిస్తున్నారు.

ఆ చట్టంలోని 17వ విభాగపు (4)వ ఉప విభాగం కింద ఈ విషయంలో సత్వరమే తర్క తీసుకోవాల్సిన అవసరం వున్న దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు చట్టంలోని 5.ఎ విభాగపు నిబంధనలు ఈ విషయానికి వర్తించరాదని ఇందుమూలముగా ఆదేశిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా : కడప — మండలం : పైదుకూరు

గ్రామము : మిట్టమానిపల్లి — రీలు నంబరు : 8

మెట్ట లేక మాగాణి	సర్వే నంబరు	పట్టాదారు పేరు/అనుభవదారుడు	విస్తీర్ణం
సర్కారు పుంత	419/1	దస్సరి చిన్నసుబ్బయ్య పెద్ద సుబ్బయ్య/ ముద్దం అప్పన్న పెద సుబ్బన్న	0.48
	429.2	దస్సరి పీరయ్య/ ముద్దం అప్పన్న పెదసుబ్బన్న	0.42
	429/3A	చింతకుంట పెద్ద సుబ్బయ్య చిన్న సుబ్బయ్య బాగ సుబ్బన్న/ ముద్దం అప్పన్న పెద్ద సుబ్బన్న	1.24
	429/4B	కోడూరు బాగిరెడ్డి ఎలమ్మ పరిశి వెంకట సుబ్బయ్య/ ముద్దం అప్పన్న పెద సుబ్బన్న	0.07
	426	మూలకాడు వెంకటయ్య/ మూలకాడు మూడేదేవదానం	3.34
	427/2	కొండుపోయిన ఎరికలయ్య/ చింతకుంట పీరన్న	1.12
	428/3	చింతకుంట చిన్న సుబ్బన్న చిన్న పీరన్న/ చింతకుంట పెద సుబ్బన్న బాల సుబ్బన్న	3.83
	490/2	ఎర్రగొల్ల పుల్లన్న/ ముద్దం నారాయణ అయ్యకారన్న	0.35
	490/3	ఎర్రగొల్ల పుల్లన్న/ ముద్దం నారాయణ అయ్యకారన్న	0.10
	495/3	ఎర్రగొల్ల పెద్ద సుబ్బన్న భార్య రామక్క/ ఎర్రగొల్ల రామక్క	0.71
	489/2	ముద్దం రామయ్య/ బోసం పెద సుబ్బయ్య	0.19
	495/2	ఎర్రగొల్ల నడిపి సుబ్బన్న గొల్ల సుబ్బన్న/ బోసం రామన్న బోసం బాలసుబ్బన్న	2.85
	497	ఎర్రగొల్ల నడిపి సుబ్బన్న/ ఎర్రగొల్ల నడిపి సుబ్బన్న	0.81
	499/2	ముద్దం పెదనారాయణ/ ముద్దం పెదనారాయణ	2.85
	501/2	మోపూరి చిన్నసుబ్బన్న/ మోపూరి సుబ్బన్న	2.80
	502/2	ముద్దం రామన్న బొల్లి ఈశ్వరయ్య చింతకుంట పీరన్న/ ముద్దం నారాయణ	0.24
	503/2	మూల రామయ్య చింతకుంట పీరన్న బాల సుబ్బన్న/ చింతకుంట పీరన్న	2.17
	504/2	జూపేటల ఎల్లన్న/ అంతల పెద్ద సుబ్బన్న	4.94
		మొత్తం :	29.00

(సం) కె. కృష్ణయ్య.

ప్రభుత్వ సహాయ కార్యదర్శి.

KA-3

రాయదుర్గం పురపాలక సంఘము

వేలం నోటీసు.

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమేమనగా రాయదుర్గం పురపాలక సంఘమునకు చెందిన వారపు సంత మార్కెట్టు మరియు అంతు వదశాలలో 1985-86 సంవత్సరమునకు అనగా 1-10-85 తేది నుండి 31-3-86 వరకు ఫీజు వసూలు జేసుకొను హక్కును 24-9-1985 తేది మంగళవారము సాయంత్రము 3-00 గంటలకు రాయదుర్గం పురపాలక సంఘ ఆఫీసునందు కమీషనరు గారికి గాని వారి అనుమతి పొందిన వారికిగాని బహిరంగముగా వేలము వేయబడును. వేలములో పాల్గొనదలచిన వారు వేలము వరకుంచు ఆఫీసు పని వేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

(సం) ఎ. ఖాదర్ మొహిద్దీన్,

రాయదుర్గం, కమీషనరు రెవిన్యూ,

తేది 7.9.85 రాయదుర్గం మునిసిపాలిటీ

కోరమాండల్ ఫెర్టిలైజర్స్ వారు మీకు సరికొత్తగా సమర్పిస్తున్న

కోరమాండల్ సిమెంట్



కోరమాండల్ సిమెంట్ ప్రత్యేక తరహాకి చెందినది. ఇందుకు కారణాలనేకం.

- కోరమాండల్ సిమెంట్ ప్లాంట్ డిజైన్ మరియు యంత్రాలను పశ్చిమ జర్మనీకి చెందిన ప్రపంచ ప్రఖ్యాత సిమెంట్-కర్మాగార యంత్రాలను ఉత్పత్తి చేసే, క్రూప్ పోలీసియస్ సంస్థ సరఫరా చేసింది.
- కోరమాండల్ సిమెంట్ తయారీలో 'డ్రై ప్రాసెస్' మరియు ప్రెక్పిన్‌టర్‌తో కూడిన 4 - అంచెల ప్రీహీటర్‌లను ఉపయోగించే అత్యాధునిక సాంకేతికం ఉపయోగించబడుతోంది.
- కోరమాండల్ సిమెంట్ ఉత్పత్తి విధానం యావత్తు క్రమబద్ధం చేయగల ఆధునిక కంప్యూటర్ పర్యవేక్షణలో ఉంటుంది. ఉదాహరణకు కంప్యూటర్‌తో పనిచేసే ఎక్స్‌రే ఎనలైజర్ ప్రతిస్థాయిలోను నాణ్యతను పరిరక్షిస్తూ అత్యుత్తమ నాణ్యతగల సిమెంట్ ఉత్పత్తికి తోడ్పడుతుంది.
- తూకం, ప్యాకేజింగ్ విషయంలో కూడా ప్రతీ కోరమాండల్ సిమెంట్ సంచి నిశితమైన పరీక్షకు గురియై ఖచ్చితంగా 50 కిలోలు నిండిన తరువాతనే బయటకు వస్తుంది.
- కోరమాండల్ సిమెంట్‌ను తగినంతగా నిలువ చేసి మీకు ఎల్లప్పుడూ సరఫరా చేయగల స్టాకిస్టులు మీకు దగ్గరలోనే నియమించబడ్డారు. ఎప్పుడు ఎంత అవసరమైతే అప్పుడే మీరు కొనుక్కోవచ్చు.
- ఇకముందు మీరు ఏదైనా నిర్మాణం చేపడితే మీరు గుర్తుంచుకోవలసిందల్లా ఒక్కటే -కోరమాండల్ సిమెంట్ - దానినితయారుచేసే సంస్థలాగానేఅత్యంతపటిష్టమైనది

కోరమాండల్ సిమెంట్
ఎన్నికైన OPC

కోరమాండల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్.
126, సరోజినీదేవి రోడ్,
సికిందరాబాద్ - 500 003.

కోరమాండల్ సిమెంట్ నిర్మాణానికి పటుత్వానికి సాటిలేనిది

Sista's-CFL-166/84 Tel

నేడే చూడండి! నేడే చూడండి!

నేడు, రేపు మరియు ఆదివారం వరకు రోజూ 4 ఆటలు



ఇల్లాలే దేవత

తాతినేని ప్రసాద్

వై.ఆర్. అనురాధాదేవి — చక్రవర్తి — నవకాంత — ఎమ్.ఎస్.నారాయణ

సంధ్య 35 ఎంఎం ఎ/సి హైదరాబాద్ 11_00 2_30 6_00 9_00
శ్రీదేవి ఎ/సి చిలకలగూడా 11_45 3_00 6_30 9_30
రామ్ థియేటర్ లాలాపేట 11_15 2_30 6_00 9_00
కోణార్క్ 70 ఎంఎం ఎ/సి- దిల్‌సుఖ్‌నగర్ 11_45 2_30 6_15 9_15
కుమార్ 70 ఎంఎం ఎ/సి-కాచిగూడ (రోజు 2 ఆటలు ఉ. 10 & మ. 1 గం)
రామకృష్ణ 70 ఎంఎం ఎ/సి-హైదరాబాద్ (ఉదయం 11 గం.)
నటరాజ్ 70 ఎంఎం ఎ/సి-సికింద్రాబాద్ (ఉదయం 10-30 గం.)
గీత హనుమకొండ
సునీల్ ఎ/సి-వరంగల్
కిన్నెరసాని ఖమ్మం
జయలక్ష్మి విజయవాడ

— శ్రీసేవన్ అర్ట్స్ పిక్చర్స్

నేడే బ్రహ్మాండమైన విడుదల

బాలాకాలం తర్వాత, సూపర్‌స్టార్ అమితాబ్ అత్యద్భుతంగా నటించిన యాక్షన్‌తో కూడిన మేటి చిత్రం.

"గిరఫ్‌తార్"

తా॥ అమితాబ్, కమల్‌హాసన్, పూనంధిల్లాన్, మాధవి, కాదర్‌ఖాన్, రంజీత్, శక్తికపూర్, రాజ్‌కిరన్ & కాంభూషణ్ కాదంబరి,

మహేశ్వరి 70 ఎం ఎం ఎ/సి మంజు
(మొదటి వారమంతా రోజూ 4 ఆటలు 11_00 2_45 5_45 8_45
11_00 2_15 5_45 9_00
నేటి నుండి ఆదివారం వరకు రోజు 4 ఆటలు

యశోధర 11_45 3_30 6_30 9_30
గోకుల్ ఆషా అరాధన శ్రీరమణ మిలన్
11_30 2_45 5_45 9_00
విమల్ షమా రాజాడీలక్స్ కమల్ షాం
12_15 3_30 6_30 9_30
సంగీత పిక్చర్ ప్యాలెస్ (రామచంద్రాపురం)
11_00 3_15 6_15 9_00

అడ్వాన్సు బుకింగ్ జుమ్మురంగా సాగుతున్నది. విరాళ చెందకుండా ఉ. 11 నుండి 1 గం. వరకు & సా. 4 నుండి 5 గం.ల మధ్య ముందుగా బుక్ చేసుకోండి.

హెచ్చరిక :— పట్టపద్దంగా "గిరఫ్‌తార్" చిత్రం తాలూకు వీడియో క్యాసెట్లు గర్భిస్తున్నను ప్రదర్శించినను నేరం క్రింద పరిగణించబడి కాపీరైట్ చట్టం 1957లో 31 (A) & (B) & (I) సెక్షన్ల క్రింద 1984 అక్టోబర్ 8 నుండి సవరించబడిన విధంగా మూడేండ్ల వరకు జైలుశిక్ష మరియు రు. 2 లక్షల వరకు జరిమానా విధించబడును. —పందన రిలీజు

నవ వనిత పక్ష పత్రిక కలువబాల తప్పక చదవండి

విజయవంతమైన 2వ వారం

సూపర్ స్టార్ కృష్ణమరియు అందాలరాణి శ్రీదేవి నటించిన ప్రణయ కావ్యచిత్రం.

రోజూ 3 ఆటలు

దీపక్ చిత్రాణి ఎ/సి హైదరాబాద్ సికింద్రాబాద్ 2_00 6_00 9_00
జ్యోతి 70 ఎంఎం రామచంద్రాపురం 2_30 6_30 9_30
విక్రాంతి (ఎ/సి) రోజూ ఒకఆట (ఉ. 11_15 గం.లు)
సీతారామ సుందర్ వరంగల్ ఖమ్మం
నటరాజ్ (నిజామాబాద్)
నేటినుంచి కృష్ణకళామందిర్ (పువ్వాల్)
బాలకృష్ణ (కరీంనగర్) రాధాకృష్ణ (మహబూబ్‌నగర్)

అడ్వాన్సు బుకింగు : ఉ. 11 గం.ల నుండి మ. 1 గం. వరకు & సా. 4 నుండి 5 గం.ల వరకు —విక్రమా ఫిలింస్ రిలీజు

నేడే చూడండి! నేడే చూడండి!

నేడు రేపు మరియు ఆదివారం వరకు రోజూ 4 ఆటలు



సుదర్శన్ 70 mm ఎ/సి-హైదరాబాద్ 11.00 2.00
మీరా ఏ/సి-సైదరాబాద్ 6.00 9.00
రాధిక కాప్రా
తిరుమల 70 mm బాదర్‌మాల్ 11_45
సురేష్ 70 mm సీతాఫల్‌మండి 2_45 6_45
సత్యం 70 mm ఎ/సి-అమీర్‌పేట 9_45
అజంతా 70 mm-సికింద్రాబాద్ రోజూ ఉ. 10 గం.లకు
కాకతీయ పిక్చర్ ప్యాలెస్ వరంగల్ అశోక్ హనుమకొండ
నర్తకి ఖమ్మం రాజరాజేంద్ర నిజామాబాద్ నటరాజ్ కరీంనగర్

అడ్వాన్సు బుకింగు: రోజూ ఉ. 11 నుండి 1 వరకు & సా. 4 నుండి 5 గం. వరకు. — శ్రీ కాయికృష్ణ

నేడే చూడండి! నేడే చూడండి!

జితేంద్ర & జయప్రద అద్భుతంగా నటించిన గొప్ప కుటుంబ గాథా చిత్రం

"మేరా సాథీ"

తా॥ జితేంద్ర, జయప్రద, రాజీవ్‌కపూర్, మందాకిని, శక్తికపూర్ మరియు సిల్క్‌స్మిత.

తారకరామ 11_15 2_45 6_00 9_00
అజంతా 12_00 3_15 6_30 9_30
మీరాడీలక్స్ 11_00 2_30 6_00 9_00
సుధా 11_30 3_15 6_15 9_30
సూరజ్ 2_30 5_45 8_45
లతా 2_30 6_00 9_00
బాలాజి 12_00 3_30 6_30 9_30
ప్రతాప్ 12_15 3_15 6_30 9_30
సైగాలైన్ (ఉ. 11 గం.ల ఆటలు సినిమాస్కోప్‌లో)
గీత (రామచంద్రాపురం) 11_30 2_30 6_15 9_15

—పద్మాలయా స్టూడియోస్ ప్రైవేటు లిమిటెడ్ డిస్ట్రిబ్యూషన్ డివిజన్ రిలీజు

అడ్వాన్సు బుకింగ్ : అజంతాలో ఉ. 11 నుండి 1 గం. వరకు & సా 4 నుండి 6 గం. వరకు, సైగాలైన్‌లో ఉ. 11 నుండి 6 గం. వరకు, మిగతా థియేటర్లలో ప్రతి ఆటకు ఒక గంట ముందుగా గలదు

విశాఖ రేవులో పేరుకుపోతున్న ఖనిజనిల్వలు

(ఆంధ్రపత్రిక విలేఖరి)

విశాఖపట్టణం, సెప్టెంబరు 12 :

విశాఖపట్టణంరేవులో ఖనిజాల నిలవలు పేరుకుపోతున్న విషయం తిరిగి ప్రభుత్వ దృష్టికి వచ్చింది.

కేంద్ర నౌకా రవాణాశాఖకు చెందిన ముగ్గురు సభ్యుల ఉన్నతస్థాయి సంఘం విశాఖపట్టణంరేవులోని "బల్క్ హాండ్లింగ్ కాంప్లెక్స్" పనితీరును పరిశీలించింది. ఖనిజ లోహ వాణిజ్యసంస్థ (ఎం. ఎం. టి. సి) దిగ్యాతులను పురస్కరించుకుని ఈ సంఘం విచారణ జరిపింది. రేవులోని ఈ విభాగం 1965లో నెలకొల్పబడింది. సంవత్సరానికి ఎనిమిదిమిలియను టన్నుల ఖనిజాన్ని నిల్వచేయడానికి ఈ విభాగం నాలుగైదు మిలియనుటన్నుల కన్న సరిపోలేకపోతోంది. ఈ విభాగంలో పరస్పరులు జరపాలని సూచిస్తూ రేవు అధికారులు, సాంకేతిక సిబ్బంది విభాగ నిర్వహణలో లోపాలను ముందుగానే గుర్తించి పరిష్కరించాలని సంఘం అభిప్రాయపడింది.

ఈ విషయంలో తరుచు విమర్శలు వస్తున్నందున దీనికి శాశ్వత పరిష్కారం కనుగొనాలని ఆ సంఘం కోరింది.

ఉదయపూర్, సెప్టెంబర్ 12

హింసాకాండకు పాల్పడిన గిరిజన తెగలను చెదరగొట్టడానికి సాలోచేట్ గ్రామంలో పోలీసులు కాల్పులు జరుపగా ఒక వ్యక్తి మృతి చెందాడు. 20 మంది గాయపడ్డారు. గాయపడిన వారిని జస్వా వారా ఆసుపత్రిలో చేర్చారు. పరిస్థితి అదుపులో వుందని అధికారులు పోలీసు బలగాలు జస్వా వారా చేరుకున్నాయని అధికార వర్గాలు తెలిపాయి.

విలువైన బహుమతులు పుచితంగా గెలవండి

1వ బహుమతి : రాజ్‌దూత్ మోటారు సైకిల్ లేదా టెలివిస్టా వి. సి. పి. కన్సోలేషన్ బహుమతి : పోర్టబుల్ టెలివిజన్స్.
(రూ. 300లోని మ్యూచువల్ కో-ఆపరేటివ్ స్కీము క్రింద) మరియు టు-ఇన్-ఒన్ (రూ. 280లో మ్యూచువల్ కో-ఆపరేటివ్ స్కీము క్రింద) ఇతరమైన వాటితో సరిపోని ఏకైక సొల్యూషన్‌కు మొదటి బహుమతి : ఇటువంటి సొల్యూషన్ కన్సోలేషన్ బహుమతులు ఇవ్వబడును.

పదకొండు పదహారు తొమ్మిది
పది పండ్రెండు పదునాలుగు
పదిహేను ఎనిమిది పదకొండు

పోస్టుకార్డుమీద నమూనా ప్రకారం తొమ్మిది భాగీ గట్టు తయారు చేయండి. ఏడు నుండి పదిహేనువరకుగల అంకెలనుండి నిలువుగా, అడ్డంగా మరియు వైమూలగా కూడి తేరువచ్చినదిమూడుసంఖ్య వచ్చేవిధంగా కూడండి. ఒకసంఖ్య ఒకేసారి వుపయోగించాలి. సమాధానం వుత్తరంలో తెలిపిన విధమైన వర్ధకికి లోబడి బహుమతులివ్వబడును. మీ ఎంట్రీలను 15 రోజులలోగా పంపండి. ప్రమోటర్ల నిర్ణయం నివరిది. దీనికి బద్ధులై వుండాలి.

SARASWATI ENTERPRISES
P.B. No. 9428, Delhi-51



రేపే విడుదల! ఉదయం ఆటతో ప్రారంభం

రేపు & ఆదివారం రోజూ 4 ఆటలు

కైమూరీస్ లేడీ డాక్టర్

యమ్.యస్.రెడ్డి, రాజేంద్రసింగ్

దేవి 70 ఎంఎం ఎ/సి-హైదరాబాద్ 2_15 6_15 9_15 (రోజూ 3 ఆటలు)
శోభన ఎ/సి-దిలాసనగర్ 11_30 2_30 6_30 9_15
మేనక ఎ/సి-లాల్‌దర్వాజ 11_00 2_30 6_30 9_00 18వ తేదీ వరకు రోజూ 4 ఆటలు)
శ్రీనివాస 35 ఎంఎం ఎ/సి-నారాయణగూడ ఉదయం 11_30 గం.
అంజలి నికిందరాబాద్ ఉదయం 10_45
అమరావతి 70 ఎంఎం ఎ/సి- సైదరాబాద్ మధ్యాహ్నం 1_45
కాకతీయ 70 ఎంఎం ఎ/సి-వరంగల్ (ఉదయం ఆటలు)
విజయ హనుమకొండ

గమనిక : ఈ చిత్రం యొక్క ప్రత్యేక రేడియో కార్యక్రమము నేడు మరియు ఆదివారం ఉదయం 9_30 గం. వివిధ భారతి వాణిజ్య ప్రసారాలు నుండి వినగలరు. —శ్రీ సాయిరాం ఫిలింస్

నేడే బ్రహ్మాండమైన విడుదల! ఉదయం ఆటతో ప్రారంభం!

నేటి నుండి ఆదివారం వరకు రోజూ 4 ఆటలు

సిహెచ్.వి.నాగయ్య సమర్పించు ప్రసాద్ ఇంటర్‌నేషనల్ ఫిలిమ్స్



వెంకటేశ్ 70 ఎంఎం ఎ/సి హైదరాబాద్ 11_00 2_15 6_00 9_00
నవరంగ్ ఎ/సి బాంబాగ్ 11_45 3_00 6_45 9_45
మనోహర్ సికింద్రాబాద్ 11_15 2_30 6_00 9_00
కోణార్క్ 70 ఎంఎం ఎ/సి దిల్‌సుఖ్‌నగర్ (ప్రత్యేక ఉదయం ఆటలు — రోజు ఉదయం 9_30 గం.లకు)
సత్యం 70 ఎంఎం ఎ/సి అమీర్‌పేట
రామా టాకీస్ (వరంగల్) (రోజు 4 ఆటలు) (త్రీ డైమెన్షన్ 70 ఎంఎం ప్రైవేట్)

—శ్రీ ద్వారకా తిరుమల వెంకటేశ్వర ఫిలింస్ విడుదల

త్వరలో!
దుష్టశిక్షణ - శిష్ట రక్షణకై యుగానికొక రూపంలో అవతరించిన నారాయణుని లీలలు చూచి తరించండి!

జగపతి ఫిలింస్

దశావతారములు

తొలిచిత్ర వి.కృష్ణప్రసాద్ దర్శకత్వం కె.ఎస్.గోపాలకృష్ణ • ఆరుద్ర • చక్రవర్తి

ఆంధ్రప్రదేశ్ శ్రీ శారదా ఫిలింస్, విజయవాడ, Ph: 63413